స్థాపితం : 1930 LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM

స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు జీవప్రదాత : నెల్లూరు శ్రీరామమూర్తి



జమీన్‌రైతు



సంపుటి : 80 సంచిక : 7 13-2-2009 శుక్రవారం 16 పేజీలు విడి ప్రతి : రూ. 5/-

చివరిరోజు కూడా రాజకీయజిత్తులు

శాసనసభ చివరిరోజు ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వ్యవహార శైలి చరిత్రలో చాలా కాలం గుర్తుండి పోతుంది. 12వ శాసనసభకు 12తేది చిట్టచివరి రోజు. దాని గడువు మే 12తేది వరకు వున్నా, సభ సమావేశం మాత్రం ఇక జరగదు. మిగిలిందంతా ఎన్నికల హడావుడి మాత్రమే. మళ్లీ ఏర్పడే సభలో ఎవరికి మెజార్టీ వస్తుందో, ఎవరు అధికార పక్షంలో కూర్చుంటారో, ఎవరు ప్రతిపక్షంలో నిలబడి శాపనార్థాలు పెడుతుంటారో ఇప్పుడే వూహించలేము. సాధారణంగా శాసనసభ, లోక్‌సభ చివరి రోజు సమావేశాలు వీడ్కోలు సభల వలె జరుగుతాయి. పాలక, ప్రతిపక్షాల సభ్యులందరూ విభేదాలు మరచి కలివిడిగా మెలగుతారు. ఎమ్మెల్యేలు మళ్లీ ఈ భవనంలోకి వచ్చే అదృష్టం తమకు వుందో లేదో అన్న దిగులుతో గుబులు గుబులుగా కనిపిస్తారు. సభా నాయకుడి హోదా కల్గిన ముఖ్యమంత్రులు ఐదేళ్ల పాటు రాష్ట్రపాలనకు తమకు అవకాశం ఇచ్చిన ప్రజలకు, సహకరించిన ప్రతిపక్షాలకు, శాసనసభ్యులకు హార్థిక కృతజ్ఞతలు చెప్తారు. అందరి ప్రసంగాలూ ఒకేరకంగా నడుస్తాయి.

కానీ 12తేది జరిగిన చిట్టచివరి సభ అందుకు పూర్తి భిన్నంగా నడిచింది. సాక్షి పత్రిక పెట్టుబడులలోని అక్రమాలపై అంత క్రితం రోజే శాసన సభ్యుల నెత్తుటి చుక్కలతో మలినమైంది శాసనసభా మందిరం. తీవ్రమైన ఆవేశకావేశాలు, కోపతాపాలతో సభ ఉడికెక్కి పోయింది. పాలక, ప్రతిపక్ష సభ్యులు ఒకరినొకరు రాజకీయ ప్రత్యర్థుల వలె కాక, ఆగర్భ శత్రువుల

తొరవ 14వ పేజీలో

తెలంగాణా ఏర్పడితే రాయలసీమ స్మశానమే!

తన చేతిలో అధికారం వున్నంత వరకు తెలంగాణా ఏర్పాటుకు ఒప్పుకొనే ప్రశ్నే లేదని ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి తేల్చి చెప్పారు. కడప, కర్నూలు జిల్లాలకు చెందిన కాంగ్రెస్ ముఖ్యులు కొందరు ఆయన్ను కలిసినప్పుడు ఈ అంశం ప్రస్తావనకు వచ్చింది. తెలంగాణాపై మీరు ప్రకటన చేయబోతున్నారని తెలిసింది, తెలంగాణా ఇస్తున్నట్లు చెప్పబోతున్నారా అని అడిగారు వారు. దానికాయన, నేను ఇక్కడున్నంత వరకు అది జరగని పని అని స్పష్టంగా తేల్చి చెప్పారు. తెలంగాణా రాష్ట్రం ఏర్పడితే రాయలసీమ స్మశానంగా మారుతుంది. మనకు చుక్క నీరు రాదు. హైదరాబాదులో మనవాళ్లు కష్టపడి పెంచుకొన్న ఆస్తులన్నీ నిరర్థకమై పోతాయి. కోస్తా


తొరవ 14వ పేజీలో

తెలంగాణా కమిటీ ఘరానా మోసం!

తెలంగాణా అంశం మీద చర్చ జరపడానికి, ప్రజల అభిప్రాయాలు స్వీకరించడానికి శాసనసభ, శాసనమండలి సభ్యులతో కలిసి ఒక కమిటీ నియమిస్తామని ప్రకటన చేశాడు ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి. చాలా తెలివిగా చేసిన మోసం ఇది. శాసనసభ నియమాల ప్రకారం, సభలో ఏర్పాటు చేసే కమిటీలు ఆ సభ కాలపరిమితి వున్నంతవరకే అమలులో వుంటాయి. సభ రద్దు అయ్యి, కొత్త సభ ఏర్పడగానే, పాత సభకు సంబంధించిన కమిటీలన్నీ రద్దయిపోతాయి. ప్రస్తుత శాసనసభకు మే 12తేది వరకు మాత్రమే గడువు వుంది. ఇప్పుడు కమిటీ ఏర్పాటు చేయడం అంటే, దాని ఆయువు మే 12తేది వరకు మాత్రమే వుంటుంది. శాసన మండలి పరిస్థితి వేరు. అది శాశ్వత సభ కాబట్టి, అందులోని కమిటీలకు కాలపరిమితి అన్న ప్రశ్నే లేదు. రెండింటి సభ్యులతో ఏర్పాటు చేసే కమిటీ మాత్రం, శాసనసభ కాలపరిమితి తీరగానే, రద్దు చేసి తీరాలి. ఈ నిజం తెలిసి కూడా ఇప్పుడు కమిటీ ప్రకటన చేయడం అంటే, తెలంగాణా

ఇప్పుడు కమిటీ ఏర్పాటు చేయడమంటే దాని ఆయువు మే12తేదితో ముగుస్తుంది.

విషయాన్ని చాలా ఎగతాళిగా తీసుకొంటున్నారని అర్థం. ఒక రకంగా ఇది తెలంగాణా ప్రజలకు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఘరానా మోసం క్రింద లెక్క దీన్ని తెలంగాణా ప్రజలు ఎట్లా స్వీకరిస్తారో రేపటి ఎన్నికలలో తేలిపోతుంది.



70 ఏళ్లక్రితం ఈ వారం

నెల్లూరు జిల్లా రైతు సంఘం సమావేశం

17-2-1939

పేజీలు: 20 వెల: అణా

పై సమావేశం 9తేదీన నెల్లూరులో సంఘాధ్యక్షులు టి.రామిరెడ్డి గారి అధ్యక్షతన జరిగి క్రింది తీర్మానాలు గావించబడెను.

1. సంఘ నిబంధనావళి తయారు చేయుటకు టి.రామిరెడ్డి, వి.కోదండరామిరెడ్డి, కె.నారాయణరావు గారలు ఉప సంఘంగా నియమింప బడిరి.

2. సంఘ వని చురుకుగా జరుగుటకు కార్యనిర్వాహకవర్గమునకు నెల్లూరు, గూడూరు, కోవూరు తాలూకాలకు ఇద్దరు వంతునను, ఉదయగిరి, రాపూరు, కందుకూరు, కావలి తాలూకాలకు ఒక్కొక్కరు వంతునను కోఆప్ట చేసుకొనవలెననిరి.

3. రైతుల, కూలీల తకరర్లను సామరస్యంగా పరిష్కరించుటకు జిల్లా రాజీసంఘము నియమించవలెను.

4. ఉదయగిరి, గూడూరు, వెంకటగిరి, రాపూరు, పొదిలి, దర్శి, కావలి, సూళ్ళూరుపేట మొదలగు నాన్ డెల్టా ఏరియాలలో కాటక పరిస్థితులున్నందు వలన ప్రభుత్వం వారు వెంటనే కరువు పనులు ప్రారంభించవలెను.

5. వెంకటగిరి జమీందారు, జిల్లాలోని ఇతర జమీందారులు శిస్తు రెమీషనివ్వవలెను.

6. ప్రభుత్వ కిస్తీ మార్చి నెల నుండి నాలుగు వాయిదాలుగా వసూలు చేయవలెను.

7. మెట్ట తాలుకాలలో కాటక పరిస్థితులుండుట వలన మెట్టలకు రెమీషన్ పద్ధతి లేకపోయినను రు1కి అధమం రెండు అణాలు రెమీషనియ్యవలెను.

క్షమాపణ చాలదు

బుధవారం ఉదయం రాష్ట్ర శాసనసభలో జరిగిన దౌర్జన్యకాండ ప్రజాస్వామ్య వ్యవస్థనే పరిహాసానికి గురి చేసింది. సాక్షి దినపత్రికలో ముఖ్యమంత్రి తనయుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అక్రమమార్గాలలో పెట్టుబడులను సమీకరించాడన్న అంశంపై వాడివేడిగా చర్చ జరుగుతున్న సమయంలో, హఠాత్తుగా మొత్తం ప్రతిపక్షం సభ్యులను సభ నుంచి సస్పెండ్ చేసింది ప్రభుత్వం. సభ్యులందరినీ సామూహికంగా మార్షల్స్ చేత బయటకు పంపేసింది. ప్రతిపక్ష సభ్యులు స్పీకర్ పోడియం దగ్గరకు వచ్చి గోలచేసి, సభను స్తంభింప చేస్తున్నప్పుడు సస్పెండ్ చేయడం, అప్పటికీ మాట వినకపోతే మార్షల్స్‌ను పిలిపించి బలవంతంగా బయటకు తరలించడం మామూలు విషయం. గతంలో కాంగ్రెస్ ప్రతిపక్షంలో వున్నప్పుడు చంద్రబాబు నాయుడు కూడా ఇదే పోకడ అవలంభించాడు. అయితే 11తేది సస్పెన్షన్లు జరిగిన సమయంలో అటువంటి పరిస్థితి లేదు. అందరు ప్రతిపక్ష నేతలూ తమ తమ సీట్లలోనే కూర్చుని వున్నారు. యనమల రామకృష్ణుడు, నాగం జనార్దనరెడ్డి వంటి ఉపనాయకులు కూడా సీట్లలోనే వున్నారు. సాక్షి పత్రిక అక్రమాలపై విచారణ జరపాలని గట్టిగా కోరడం తప్ప అల్లరికి దిగలేదు ఎవరూ. కానీ తన కుమారుడి మీద ఆ మాత్రం ఆరోపణలు కూడా సహించలేక పోయాడు ముఖ్యమంత్రి. కౌరవ సభలో ధృతరాష్ట్రుడు ప్రదర్శించిన పుత్ర వాత్సల్యం కంటే అధికంగా తన కుమారుడిని ప్రేమిస్తున్నట్లున్నారాయన. అది ఆయన ఇష్టం. కాకి పిల్ల కాకికి ముద్దు. ఎవరి బిడ్డల మీద వారికి ప్రేమ వుండడంలో నేరమేమీ లేదు. కానీ ఇక్కడ సమస్య పుత్ర వాత్సల్యం కాదు. సాక్షి మీద మూడురకాల ఆరోపణలు వచ్చాయి. అందులో పెట్టుబడి పెట్టిన పారిశ్రామికవేత్తలందరూ ప్రభుత్వం నుంచి గనులు, భూములు, కాంట్రాక్టులు, క్రమబద్ధీకరణలు పొందిన వారు మాత్రమే కావడం మొదటి ఆరోపణ. ముఖ్యమంత్రికి ఇవ్వాల్సిన లంచాలు పెట్టుబడుల రూపంలో ఇచ్చారని స్పష్టంగా అర్థమైపోతున్నది. ఈ పెట్టుబడులను మారిషస్ కేంద్రంగా పనిచేసే కంపెనీల ద్వారా సాక్షి కంపెనీలోకి తరలించడం రెండవ ఆరోపణ. ఫెమా చట్టాలను అతిక్రమించే ప్రక్రియ ఇది. సాక్షిలోకి ఇట్లా మారిషస్ నుంచి తరలించిన పెట్టుబడి, దాని మొత్తం పెట్టుబడిలో 32 శాతానికి మించిందన్నది మూడవ ఆరోపణ. ప్రింట్ మీడియా రంగంలో విదేశీ పెట్టుబడులు 26 శాతానికి మించకూడదని రిజర్వ్ బ్యాంక్ నిషేధం విధించి వుంది.

మూడు రకాల చట్టాలను సాక్షి అతిక్రమించిందని, వాటిపై దర్యాప్తు జరపాలని ప్రతిపక్షాలు గోల చేశాయి. చాలా తీవ్రమైన విషయమిది. ఒక ముఖ్యమంత్రి కుమారుడు వందలాది కోట్ల రూపాయల అవినీతి ఆర్జనను అన్ని రకాల చట్టాలను అతిక్రమించి బరితెగింపుగా తన కంపెనీలో పెట్టుబడులుగా మార్చుకోవడం దేశ చరిత్రలో ఎప్పుడూ జరగలేదు. తన మీద, తన కుమారుడి మీద ఈ స్థాయిలో నేరపూరిత నిందలు పడినప్పుడు, తన నిర్దోషిత్వాన్ని నిరూపించుకోవడం ముఖ్యమంత్రి ధర్మం. కానీ అందుకు విరుద్ధంగా ప్రతిపక్షం మీద ఎదురు దాడికి దిగాడు. చంద్రబాబు నాయుడు కుటుంబం సడిపే హెరిటేజ్ కంపెనీలో అక్రమాలున్నాయని ప్రతివిమర్శ చేశాడు. ఆయన వద్ద అందుకు సంబంధించిన సమాచారం వుంటే, దానిపై నేరుగా విచారణకు ఆదేశించవచ్చు. కోరిన దర్యాప్తు సంస్థకు బాధ్యత అప్పచెప్పవచ్చు. కానీ తనపై వచ్చిన ఆరోపణల నుంచి ప్రజల దృష్టి మళ్లించడానికి ఎదురుదాడులతో సరిపుచ్చడం ఘోరమైన నేరం. సాక్షి పత్రిక అక్రమాలపై విచారణకు సమ్మతిస్తే, ప్రతిపక్షాల గోల దానంతట అదే ఆగిపోతుంది. అట్లా విచారణ జరిపితే తన కుమారుడు కష్టాలలో పడతాడన్న భయంతో, ప్రతిపక్ష సభ్యులను శాసనసభ నుంచి ఎత్తి బయటవేయించారాయన.

ఈ దుష్టవ్యూహాన్ని సమ్మతించడం స్పీకర్ చేసిన మొదటి తప్పు. మార్షల్స్ ద్వారా సభ్యులను బయటకు పంపేటప్పుడు, సభ్యుల పట్ల గౌరవభావంతో వ్యవహరించాలని కఠినంగా ఆదేశించడం స్పీకర్ల కర్తవ్యం. ఎప్పుడు సభలో ఇటువంటి సన్నివేశాలు ఏర్పడినా, సభ్యులు ప్రతిఘటించడం, మార్షల్స్ వారిని చేతులు మీద మోసుక వెళ్లడం సహజం. కానీ ఇక్కడ మార్షల్స్ దౌర్జన్యపూరితంగా వ్యవహరించారు. ఇద్దరు ఎమ్మెల్యేలకు నెత్తుటి గాయాలయ్యాయంటే, వారి పోకడ ఎంత దురుసుగా వుండిందీ అర్థం చేసుకోవచ్చు. మార్షల్స్‌కు ఆ అధికారం లేదు. వీధులలో ఆందోళన చేసేవారి మీద ప్రయోగించినట్లు దౌర్జన్యకర పోకడ అవలంభించడానికి లేదు. శాసనసభకు కొన్ని స్పష్టమైన అధికారాలు, హక్కులు, సాంప్రదాయాలు వున్నాయి. సభ్యులను బయటకు తరలించడం తమ చేతకానప్పుడు, ఆ విషయం స్పీకర్‌కు చెప్పి, అదనపు మార్షల్స్‌ను రప్పించే ప్రయత్నం చేయాలి. కానీ ఇక్కడ అందుకు విరుద్ధంగా జరిగింది. స్పీకర్ అనుమతి లేకుండా మార్షల్స్ కాని సాధారణ పోలీసులను సభ లోపలకు రప్పించారు. శాసనసభ సాంప్రదాయాలు తెలియని పోలీసులు సభ్యులపట్ల దురుసుగా ప్రవర్తించారు. ఆ సన్నివేశాలను చిత్రీకరిస్తున్న విలేకరుల మీద కూడా దౌర్జన్యానికి దిగారు. శాసనసభను వీధి పోరాట వేదికగా మార్చారు. జరిగింది తప్పని అర్థమైంది కాబట్టే, స్పీకర్ సురేష్‌రెడ్డి నిజాయితీగా రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్తున్నానని ప్రకటించారు. అయితే ఇది ఒట్టి క్షమాపణలతో ముగిసిపోయే వ్యవహారం కాదు. సభ ప్రతిష్టకు, హక్కులకు తీవ్రమైన భంగం కల్గిన సంఘటన, దీనికి బాధ్యులైన వారిని గుర్తించి కఠినంగా చర్య తీసుకోవడం స్పీకర్ బాధ్యత. అది మాని, క్షమించమని దీనంగా వేడుకొంటే స్పీకర్ స్థానంలో వుండడానికి ఆయన అర్హుడు కాదని అర్థం.

50 ఏళ్లక్రితం ఈ వారం

అక్షరతర్పణం

13-2-1959

పేజీలు: 16 వెల: 0-3-0

జమీన్‌రైతు జనకులు నెల్లూరు వెంకటరామనాయుడు గారు అష్టమి వారనే కఠోరవార్త మాలానే, అసంఖ్యాకులైన వారి మిత్రులకు, అభిమానులకు దుఃఖసాగరమున ముంచగలదు.

సుఖమెరుగని, ఒక ప్రజాహిత జీవితం శాశ్వత విశ్రాంతిని పొందినది. 'జమీన్‌రైతు' పితృహీనమైనది. మరెన్నో సంస్థలు ఒక ఆప్తుని కోల్పోయినవి. రామానాయుడుగారు సంకల్ప సిద్ధులు, ఆదర్శమూర్తులు, నిస్వార్థ నిరాడంబర ప్రజా సేవకులు, త్యాగధనులు. వారు ప్రవేశించిన ప్రతి వుద్యమము సాఫల్యత నొందినది; వారు చేపట్టిన ప్రతి సంస్థ శాశ్వతత్వాన్ని పొందినది. వారు ధన్యజీవులు. దేశ దాస్య విముక్తి ప్రేరితులైన నాయుడుగారు, కంకణం ధరించి, పిన్న వయస్సులోనే స్వరాజ్య శంఖాన్ని పూరించినారు. అకుంఠిత దీక్షతో ఆ వ్రతాన్ని అనుష్ఠించినారు. స్వాతంత్ర్య భానోదయాన్ని కన్నులార గాంచగలుగడమే గాదు; స్వతంత్ర భారతదేశ పౌరుడుగా దాని అభివృద్ధిని పన్నెండేళ్ల పాటు గాంచగలిగాడు. జమీన్‌దార్ల దుష్పాలన క్రింద చితికిపోతున్న రైతు కుటుంబాలను కన్నులారా చూచారు. వారి నిరంకుశత్వాన్నుండి జమీన్‌రైతులకు విముక్తి కల్గించాలని సంకల్పించారు. ఉద్యమాన్ని ప్రారంభించారు. జమీన్‌దారీ వుద్యమం నుండి వుద్భవించినదే 'జమీన్‌రైతు' పత్రిక. "నేనే ఎడిటరు, నేనే గుమాస్తా, నేనే జవాను, నేనే స్వీపరుగా తయారైనాను" అని నాయుడుగారు ఒక సందర్భంలో వ్రాసుకొన్నారు. దివంగతుడైన ఆ మహా నీయుని సంస్మరిస్తూ; వారి సంకల్ప బలం, విశుద్ధ వర్తన, మాకు ఆదర్శమై ఇక ముందు పత్రికా నిర్వహణలో మాకు శక్తిని ప్రసాదించగలవని ఆశిస్తూ, అశ్రుతర్పణం వదలుతున్నాము.

జమీన్‌రైతు సంపాదకీయం నుంచి

మేయర్ మేల్కొన్నారు!

బొల్లినేని హాస్పిటల్ దగ్గర నిర్మిస్తున్న ఫైవ్‌స్టార్ హోటల్ యాజమాన్యం ఎమ్మెల్యే వివేకానందరెడ్డి అండతో ప్రభుత్వ భూమిని ఆక్రమించి నిర్మాణాన్ని చేపట్టారని నెల్లూరు నగర మేయర్ శ్రీమతి పులిమి శైలజారెడ్డి ఆరోపించడం హాస్యాస్పదంగా వుంది. ఇన్ని రోజులుగా మేయర్ గారికి ఆ ఆక్రమణలు కన్పించలేదా? దాదాపు తన పదవి పూడిపోయే సమయంలో హఠాత్తుగా గుర్తొచ్చిందా? మేయర్ కూడా ఆ రహదారిలో ఎన్నోసార్లు ప్రయాణం చేసి వుంటారు కదా. పారుదల కాలువను ఆక్రమించి నందువల్ల, వర్షపునీరు పోయేందుకు మార్గం లేక చిన్నపాటి వర్షానికే ఈ ప్రాంతంలో నీరు నిలిచి నగరవాసులకు ఎంతో ఇబ్బంది కల్గిస్తున్నది. ప్రభుత్వ భూమిలో చిన్న గుడిసె వేసు కుంటే పీకిపారేసే అధికారులు ఈ హోటల్ వైపు కన్నెత్తి కూడా చూడలేదంటే కచ్చితంగా రాజకీయమే కారణం.

చంద్ర నెల్లూరు

బంద్‌లతో ఇబ్బంది!

చీటికి మాటికి బంద్, హర్తాళ్‌లు చేయడం పరిపాటయ్యింది. ఈ రోజుల్లో నిరసన తెలపడానికి ఎన్నో శాంతియుత మార్గాలున్నాయి. హర్తాళ్, బంద్‌ల వల్ల కలిగే అనర్థాలు ఎన్నో.. ఎన్నెన్నో. దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులు, ఉద్యోగస్తులు, నైట్‌డ్యూటీ చేసి వచ్చే వారు బస్సులు, ఆటోలు లేక ఇబ్బందులు పడతారు. హాస్పిటల్‌కు వెళ్లే రోగులు, గర్భిణులతోపాటు ఏ పూటకు ఆపూట సంపాదించుకొనేవారు పస్తులు వుండవలసిందే. మనది శాంతికాముక దేశం. గాంధీగిరిలో నిశ్శబ్ద నిరసనలు చేపట్టవచ్చు. దీనివల్ల సామాన్యుల జీవితాలు అతలాకుతలం కావు.

జి.హరినాథరావు చెన్నై

జనవాణి

కార్యకర్తలకు చేసిందేమిటో!

ముఖ్యమంత్రి, పిసిసి అధ్యక్షునితో పాటు రాష్ట్రమంత్రులు కూడా ఎన్నికల వేళ ప్రజలను చైతన్యం చేయమని పార్టీ కార్యకర్తలకు పదేపదే చెబుతున్నారు. వీరి ప్రకటన విని కార్యకర్తలు పొరపాటున కూడా మోసపోకూడదు. 30 ఏళ్ల నుంచి కాంగ్రెస్ కార్యకర్తగా జిల్లాలో పార్టీ జెండా మోస్తున్నాను. పార్టీ ఆదేశించే వివిధ కార్యక్రమాలు చేపట్టాను, ఎంతో డబ్బును, విలువైన కాలాన్ని వృధా చేశాను. నిబద్ధత గల కార్యకర్తగా నాకు పార్టీ చేసిందేమిటో నెల్లూరు జిల్లాలోని మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ పెద్దలు చెప్పగలరా? ప్రజా సమస్యలపై మంత్రులకు వినతి పత్రాలిస్తే బుట్టదాఖలు చేశారు. కాబట్టి నేతల మాటవిని ఇల్లు, ఒళ్లు గుల్ల చేసుకోవద్దు.

జి.రామకృష్ణప్రసాద్ గంగవరం

మరీ ఇంత అన్యాయమా?

మాది విడవలూరు మండలం, ఊటుకూరు గ్రామం. మా గ్రామంలోని సర్వే నెం. 911/2లో అటవీశాఖ భూమి 112 ఎకరాల 21 సెంట్లు వుండింది. అనాదిగా గ్రామ రెవిన్యూ రికార్డులలో కూడా ఫారెస్ట్ భూమి అని నమోదై వుంది. దీన్ని ఇటీవల కొందరు ధనిక భూస్వాములు కబ్జా చేయాలనే వుద్దేశ్యంతో రెవిన్యూ రికార్డును తారుమారు చేసి, జిల్లా ఉన్నతాధికారులను మేనేజ్ చేసి, ఈ భూమి అటవీశాఖది కాదని ఉత్తర్వులిప్పించారు. రిజిస్ట్రార్ ఆఫీసుకు కూడా ఈ ఉత్తర్వులు పంపించారు. ఇంతకంటే అన్యాయం మరొకటి లేదు. జిల్లా కలెక్టర్ ఈ విషయమై స్వయం విచారణకు పూనుకొని ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలి.

పాశెపు నాగేంద్ర ఊటుకూరు

ఏటీఎంల తీరు అధ్వాన్నం!

ప్లేటబ్యాంక్ ఆఫ్ ఇండియా దేశంలోనే అతి పెద్ద బ్యాంక్‌గా పేరు ప్రఖ్యాతులు గాంచింది. అనతికాలంలోనే ఎక్కువ ఏటీఎం కేంద్రాలను నెలకొల్పిన ఘనత పీరిది. కాని ఈ ఏటీఎం కేంద్రాల నిర్వహణ అధ్వాన్నంగా వుంది. నెల్లూరు నగరంలోని బ్యాంక్ నీకృష్ణంలో వదిచేసిన ఏటీఎం కేంద్రాల్లో తరచూ మిషన్లు మొరాయిస్తున్నాయి. ఎసిలు పని చేయడం లేదు. కేంద్రాల లోపల కర్టన్ల వంటి అమరికలు లేవు. డ్రా చేసుకొనే నగదు పరిమితిని పెంచారేగాని సౌకర్యాలు గూర్చి పట్టించుకోకుంటే ఎలా?

సి.హెచ్.సురేష్‌బాబు నెల్లూరు

నెల్లూరు ముచ్చట్లు

ముఖ్యమంత్రి రావడం లేదు

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఈ నెల 14వ తేది నెల్లూరు జిల్లా పర్యటనకు రావడం లేదు. ఆ రోజు ముఖ్యమంత్రి గుంటూరు జిల్లాలో పర్యటిస్తున్నారు. ఫిబ్రవరి మూడవ వారంలోనైనా ముఖ్యమంత్రిని నెల్లూరు తీసుకరాను ఆనం సోదరులు ప్రయత్నిస్తున్నారు.

పోలీసుల తీరు మారడం లేదు

నెల్లూరు నగరంలో వన్, త్రీ, ఫోర్త్ టౌన్‌లలో ఎస్‌ఐలుగా పనిచేసే కిషోర్‌కుమార్, శ్రీనివాసులురెడ్డి, వేమారెడ్డి, ప్రతిపక్షనాయకులు చేసే ఉద్యమాలను అణచివేయను మరీ కిరాతకంగా విధులు నిర్వహిస్తున్నారు. గురువారం వేకువజామున సోమశిల జలాల అక్రమ తరలింపును నిరసిస్తూ నిరవధిక నిరాహారదీక్ష చేస్తున్న సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిని ఆసుపత్రికి తరలించే విషయంలో ఈ ముగ్గురు ఎస్‌ఐలు దురుసుగా డ్యూటీ నిర్వహించారు. దీక్షలో బలహీనంగా వున్న సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిని పట్టుకొని విసిరి అంబులెన్స్‌లో వేశారు. తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షుడు బీద రవిచంద్రను విసురుగా త్రోసివేయడంతో కిందపడ్డారు. ఆయనపై ఓ లాఠీ దెబ్బ పడింది. మిగతా తెలుగుదేశం కార్యకర్తలను కుక్కల కంటే హీనంగా కొట్టారు.

నెల్లూరులో మిత్రా

ప్రజారాజ్యం పార్టీ అధికార ప్రతినిధి పుచ్చలపల్లి మిత్రా 11వ తేది నెల్లూరు వచ్చారు. ఉదయం పార్టీ మహిళా విభాగం సమావేశంలో పాల్గొన్న ఆయన సాయంత్రం పార్టీ ఆఫీసులో విలేకరులతో మాట్లాడారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మిగతా ఏ పార్టీ ఇవ్వని విధంగా బిసిలకు ప్రజారాజ్యం పార్టీ సీట్లు కేటాయిస్తుందన్నారు. పార్టీ అధికారం చేపట్టగానే దశలవారీగా మద్యపాన నిషేధం విధిస్తుందన్నారు. రాష్ట్రంలో భావస్వారూప్యంలేని కూటములు ఒక్కటవ్వడం వల్ల కలిగే ప్రయోజనం శూన్యమన్నారు. నెల్లూరులో పార్టీని బలోపేతం చేయడమే ప్రస్తుతం తన ముందున్న లక్ష్యమన్నారు. అధిష్టానం ఆదేశిస్తే నెల్లూరు నుంచి పోటీ చేస్తానన్నారు. ప్రజల సమస్యలకే తమ పార్టీ అజెండాలో ప్రాముఖ్యతనిస్తుండడం వల్ల దీని ప్రకటన ఆలస్యమవుతుందన్నారు.

నెల్లూరులో డెంగీజ్వరం

నెల్లూరు నగర ప్రజలను పలు రకాల వ్యాధులు పట్టిపీడిస్తున్నా అధికార యంత్రాంగానికి, ప్రజాప్రతినిధులకు పట్టడం లేదు. గడచిన ఆరు నెలలుగా కలుషిత నీరుతాగి వేలాది మంది నెల్లూరీయులు కామెర్ల వ్యాధి బారినపడ్డారు. ఇది చాలదన్నట్లు జనవరి నెలలో జ్వరాలు జనాన్ని పట్టిపీడించాయి. ఈ జ్వరాలతో మహా ప్రమాదకరమైన 'డెంగీ' కేసులు నెల్లూరులోనూ కనిపిస్తున్నాయి. గత రెండేళ్లలో పదుల సంఖ్యలో పిల్లలు, పెద్దలకు డెంగీ జ్వరం సోకినా ఆ ప్రాంతాల్లో పరిశుభ్రత మెరుగుపర్చే చర్యలేలేవు. ఈవారంలో నెల్లూరు కపాడిపాళెంకు చెందిన మూడేళ్ల కావ్య డెంగీ జ్వరంతో బాధపడుతూ నారాయణ హాస్పిటల్‌లో చేరగా, ప్రమాదకరంగా వుందని డాక్టర్లు ఆమెను చెన్నైకు పంపారు. కార్పొరేషన్ అధికారగణం నగరంలో పేరుకపోతున్న చెత్తాచెదారాల తొలగింపుకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాల్సి వుంది.

నడిరోడ్డుపై దీక్షకు ఎలా అనుమతిస్తారు?

తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి సోమశిల జలాల అక్రమ తరలింపును నిరసిస్తూ చేస్తున్న దీక్ష సమంజసమే. దీన్ని ఎవరూ కాదనరు. కానీ ఆయన ఎంచుకొన్న స్థలంపై ఉన్నతాధికారులు వెనుకాముందు ఆలోచించక అనుమతి నివ్వడం విమర్శలకు తావిచ్చింది. దీక్ష అంటూ ఒకవైపు రోడ్డు బ్లాక్ చేయడంతో ట్రాఫిక్ మొత్తం ట్రంకురోడ్డుపై పడి మూడు రోజులపాటు వాహన చోదకులు నానాపాట్లు పడ్డారు.

104 వాహనంలో వైద్యసేవలు

గ్రామీణ ప్రాంతాలలో సంచార వైద్య సేవలందించాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం 104 వాహనంలో వైద్య సేవలకు శ్రీకారం చుట్టింది. జిల్లా కలెక్టర్ రాంగోపాల్ 10వ తేది ఈ వాహనాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో లాంఛనంగా ప్రారంభించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు మూడు కిలోమీటర్ల పరిధిలో వున్న గ్రామాలకు 104 వాహనంలో వుండే ఏడుగురు వైద్య సిబ్బంది తమ సేవలందిస్తారు. నెల్లూరు, గూడూరు, ఉదయగిరి, వెంకటగిరి, సూళ్లూరుపేట, కావలి ప్రాంతాల్లో ప్రజల వద్దకే వైద్యం వెళ్లను 20 వాహనాలను సమకూర్చి పెట్టారు.

కలెక్టరేట్‌కు ఓటింగ్ యంత్రాలు

అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలకు నోటిఫికేషన్ త్వరలో వెలువడుతుందన్న దానికి సూచనగా 9వ తేది కలెక్టరేట్‌కు 22 లారీల్లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు వచ్చి చేరాయి. ఇవన్నీ కొత్త యంత్రాలు. గతంలో వినియోగించినవి ఇప్పటికీ భద్రంచేసి పెట్టారు.

నగరంలో ఆగని చోరీలు

నెల్లూరు నగరంలో తిరిగే జనం జేబులు, వాహనాల్లో డబ్బులు పెట్టుకొని ఆదమరిస్తే తిరిగి చూసేసరికల్లా చోరీకి గురవుతున్నాయి. 9వ తేది నాయుడుపేటకు చెందిన బియ్యం వ్యాపారి బృందావనంలోని బ్యాంక్‌లో 1.80లక్షలు డ్రా చేశాడు. ఈ మొత్తాన్ని ఎవరు చూస్తారన్న ధీమాతో స్కూటర్ కవర్‌లోపెట్టి ప్రక్కనున్న మందుల షాపుకు వెళ్లి వచ్చేసరికి అదృశ్యమైపోయాయి. దీంతో బాధితుడు లబోదిబోమంటూ మూడవ పట్టణ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశాడు.

నెల్లూరుకు టాటాలు

ప్రఖ్యాత పారిశ్రామిక సంస్థ టాటా జిల్లాలో తన కార్యకలాపాలు మొదలెట్టింది. తడ సమీపంలోని మాంబట్టు సెజ్‌లో టాటా రియర్సన్ ఫ్యాక్టరీకి కంపెనీ ఛైర్మన్ ఫ్రాంక్ మెనోజ్ ప్రారంభోత్సవం చేశారు. మొదట 50 కోట్లు పెట్టుబడితో ఈ ఫ్యాక్టరీలో స్టీల్ ప్లేట్ల తయారీ మొదలు పెడతారు. ఆతర్వాత మరో ఏడాదికి 200 కోట్ల రూపాయలతో విస్తరిస్తారు. మొదట తమిళనాడులోని గుమ్మడిపూండిలో ఈ ఫ్యాక్టరీ పెట్టదలచినా, రాష్ట్ర ప్రభుత్వం చేసిన విజ్ఞప్తి మేరకు ఇక్కడకు తరలి వచ్చినట్లు సంస్థ ఛైర్మన్ చెప్పారు. ఈ ఫ్యాక్టరీలో 60 శాతం మేర స్థానికులకు ఉద్యోగాలిస్తామన్నారు.

శ్రీకృష్ణదేవరాయ జయంతి సభ

నెల్లూరు వర్ధమాన సమాజం నేతృత్వంలో 21వ తేది టౌన్‌హాల్‌లో శ్రీకృష్ణదేవరాయ జయంతి సభ జరుగుతుంది. సీనియర్ న్యాయవాది పి.వి. రమణారెడ్డి అధ్యక్షత వహిస్తారు. మోపూరు వేణుగోపాలయ్య ఆముక్తమాల్యద కావ్యంపై మాట్లాడి సభాపోషకులు పూనూరు పోలారెడ్డి చేతుల మీదుగా సన్మానం అందుకొంటారు.

కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఛైర్మన్‌గా బాలసుధాకర్

కాంగ్రెస్ పార్టీలో నిఖార్సైన కార్యకర్త, మాజీ కౌన్సిలర్ టి.బాలసుధాకర్‌ను ఆ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ఛైర్మన్‌గా నియమించారు. నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి సిఫార్సుతో నియామకం జరిగినా సుధాకర్ 1978 నుంచి పార్టీలో కార్యకర్తగా పనిచేస్తున్నారు. 1987 నుంచి నెల్లూరు నగరంలోని ఇందిరాభవన్ నిర్వహణ బాధ్యతలు చూస్తున్న సుధాకర్ పార్టీలో జాయింట్ కార్యదర్శిగా, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా కూడా పనిచేశారు. 2000 సంవత్సరం పార్టీ కౌన్సిలర్‌గా నెల్లూరు నగరంలో గెలుపొంది డివిజన్ ఛైర్మన్‌గా కొనసాగారు. గత కార్పొరేషన్ ఎన్నికల్లో సుధాకర్‌కు ఎమ్మెల్యే వివేకానందరెడ్డి టిక్కెట్ రాకుండా చేసినా పార్టీలో తనపని తాను చేసుకోబట్టే నేడు జిల్లాస్థాయి పదవి ఆయన్ను వరించింది.

అల్లూరు కాలేజీకి కొత్త ప్రిన్సిపాల్!

అల్లూరు రామకృష్ణ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్‌గా మేడా రామకృష్ణారెడ్డి నియమితులయ్యారు. మేడా రమణారెడ్డి పదవీ విరమణ చేయడం ఆయన తర్వాత సీనియార్టీలో వున్న ఎకనామిక్స్ లెక్చరర్ ఖలీల్‌బాషా ఈ బాధ్యతలు స్వీకరించను నిరాకరించడంతో రామకృష్ణారెడ్డిని ఈ పదవి వరించింది. కామర్స్ బోధించే రామకృష్ణారెడ్డి బహు నేర్పరి. ఆయన కాలంలో రామకృష్ణా విద్యాసంస్థలు మరింత అభివృద్ధి చెందాలని ఆశిస్తున్నాం.



కావలి మండలం మన్నంగిదిన్నెలో జనహిత చారిటబుల్ ట్రస్ట్ నేతృత్వంలో జరుగుతున్న సామూహిక సీమంతాలు.

మన్నంగిదిన్నెలో సీమంతాలు

కావలి మండలం మన్నంగిదిన్నెలో జనహిత చారిటబుల్ ట్రస్ట్, ఐసిడిఎస్, భారతక్షేత్ర ప్రచార విభాగం సంయుక్త యాజమాన్యాన గర్భిణీ స్త్రీ ఆరోగ్య సంరక్షణపై అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం 15 మంది గర్భవతులకు ఎమ్పీడిఓ కనకదుర్గా భవాని, సిడిపిఓ పద్మజ కలసి సీమంతాలు చేశారు. గర్భవతులకు చీర సారెలు ఆంధ్ర బ్యాంకు వుద్యోగి ఎ.వి.రావు సమకూర్చారు.

డాక్టర్ జగదీష్‌కు ఆహ్వానం

నెల్లూరీయుడు, ప్రత్యామ్నాయ ఇంధనవనరుల నిపుణుడు డాక్టర్ జగదీష్‌కు మార్చి 10వ తేది నుండి 14వ తేది వరకు థాయిలాండ్‌లో జరిగే వరల్డ్ బయోడైవర్సిటీ కాంగ్రెస్‌లో పాల్గొనమని ఆహ్వానమందింది. డాక్టర్ జగదీష్ ఇప్పటికే 30 దేశాలలో జరిగిన అంతర్జాతీయ వైజ్ఞానిక సదస్సుల్లో పాల్గొని తన పరిశోధనలు సమర్పించారు. ప్రతిష్టాత్మకమైన మార్గరెట్ నోబుల్ ఫౌండేషన్, సిటెల్, అమెరికా అవార్డుతోపాటు మరో 14 జాతీయ, అంతర్జాతీయ అవార్డులు అందుకొన్నారు.

కేర్ దంత వైద్యశాలలో బ్రెజిల్ డాక్టర్

నెల్లూరు పొగతోటలోని కేర్ సూపర్‌స్పెషాలిటీ డెంటల్ ఆస్పత్రిని బ్రెజిల్ దేశంలోని ప్రముఖ ఇంప్లాంటాలజీ నిపుణులు మార్కో ఆరిలియో 8వ తేది సందర్శించారు. రాష్ట్రంలో అనుసరించే దంత వైద్యాన్ని రోటరీ ఇంటర్నేషనల్ సంస్థ తరపున పరిశీలించేందుకు ఈ ఆస్పత్రికి వచ్చారాయన. హాస్పిటల్ అధినేత డాక్టర్ స్వరూప్‌కుమార్‌రెడ్డి ఇక్కడ అందే వైద్యసేవలన్నీ ఆయనకు వివరించారు.

సింహపురి పబ్లిక్ స్కూల్ రాజు మరణం

నెల్లూరు పొదలకూరు రోడ్డులో సింహపురి పబ్లిక్ స్కూల్ నడుపు తుండిన ముప్పాళ్ల శంకరరాజు(60), 9వ తేది గుండెపోటుతో మరణించారు. రాజుగా ప్రసిద్ధుడైన ఈయన నెల్లూరు నగరంలో ట్యుటోరియల్స్ నడపడం ఆరంభించిన వ్యక్తుల్లో రెండవవారు. వాకాడులో చదువు పూర్తి చేసుకొన్న ఆయన నెల్లూరు సాల్ట్ స్టేషన్ దగ్గర ముందు ట్యూషన్స్ చెప్పేవారు. ఆ తర్వాత చాకలివీధిలో రాజు ట్యుటోరియల్ ప్రారంభించారు. ఆ తర్వాత జర్నలిస్టుకాలనీలో సింహపురి పబ్లిక్‌స్కూల్‌ను కొన్నాళ్లు నడిపి పొదలకూరురోడ్డులోని విశాలమైన ప్రాంగణానికి మార్చారు. జాతీయస్థాయి పరీక్షలకు నెల్లూరు విద్యార్థులను మొదట సంసిద్ధం చేసిన వ్యక్తి రాజు. నగరంలో ఆయన తర్వాత కోచింగ్ సెంటర్లు ప్రారంభించిన వారు కోట్లకు పడగలెత్తినా రాజు మాత్రం ఆర్థికాభివృద్ధిని పొందలేదు. ఆయనకు కుమార్తె, కుమారుడు వున్నారు.

***

బుచ్చిరెడ్డి పాళెం అమ్మవారితోపు గ్రామవాసి, న్యాయవాది సిద్దారెడ్డి వెంకటసుబ్బారెడ్డి(69), బుచ్చి - ముంబాయి రోడ్డులో 8వ తేది జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించారు. మద్రాస్ యూనివర్సిటీలో లా చదివిన వెంకటసుబ్బారెడ్డి, నెల్లూరులో ప్రఖ్యాత న్యాయవాది మేనకూరు ఆదిశేషారెడ్డి వద్ద కొన్నాళ్లు జూనియర్‌గా పనిచేసి ఆతర్వాత స్వంతంగా ప్రాక్టీస్ మొదలు పెట్టారు. పలు బ్యాంకులకు లీగల్ అడ్వైజర్‌గా పనిచేసిన ఆయన, జీవితాంతం శాఖాహారిగా వున్నారు. వినోబాభావే ప్రభావంతో గాంధేయవాదిగా మారారు. కొన్నాళ్లు వినోబాభావే ఆశ్రమంలో వుండినారు. 69ఏళ్ల వయస్సులోనూ ఆయన సైకిల్‌పై నెల్లూరు నుంచి స్వగ్రామానికి వెళ్లేవారంటే ఎంత సాదాసీదాగా జీవనం గడిపేవారో అర్థం చేసుకోవచ్చు.

అమ్మ ఫర్నిచర్స్
A House of Life style furnitures

బంగారం స్పెషల్ ఆఫర్
BIS 916 హాల్‌మార్క్ బంగారు ఆభరణములపై
నవరకు రూ.400/- తగ్గింపు.
గ్రాముకు రూ.50/- తగ్గింపు.
డైమండ్స్ పై 10% తగ్గింపు.
గోల్డ్ ప్యాలెస్
హోటల్ శివం ఎదురుగా, జిల్లా పరిషత్ ఆఫీసు సెంటర్, ఆచారివీధి, నెల్లూరు.
ఫోన్: 2331133, 2327611

కాంగ్రెస్ టిక్కెట్ల పంపకం కంపు... కంపు!

జిల్లా కాంగ్రెస్ టిక్కెట్ల పంపకం వివాదం వీధిన పడుతున్నది. కంపు కంపుగా తయారౌతున్నది. చిట్టచివరి అసెంబ్లీ సమావేశాలు కూడా ముగిసిపోయాయి కాబట్టి, పది మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు టిక్కెట్ల వేటలో పడ్డారు. అయితే ఏ ఇద్దరి మధ్య ఒద్దిక లేదు. ఎవరిదారి వారిదే. ఎవరి ప్రయత్నం వారిదే. నాలుగున్నరేళ్ల క్రితం కాంగ్రెస్ ఎన్నికల రాజకీయం ఒక పెళ్లి వేడుక వలె నడిచింది. ఒకే మాట ఒకే బాణం అన్నట్లు అందరూ ఒక్కదారిలో నడిచారు. ఇప్పుడు దానికి పూర్తి విరుద్ధం. ఎలపట, దాపట ఎద్దులకు ఒద్దిక లేదు. దానితో ఎన్నికల బండి అడ్డదిడ్డంగా నడుస్తున్నది. ఒక్క నియోజకవర్గంలో కూడా ఏకాభిప్రాయం లేదు. తెలుగుదేశం దాదాపుగా అన్ని స్థానాలకు, ప్రజారాజ్యం సగ భాగం సీట్లకు అభ్యర్థులను ఖరారు చేసుకొని ప్రచారంలో నిమగ్నమైపోతే, కాంగ్రెస్‌వాదులు మాత్రం టిక్కెట్ల కోసం హైదరాబాద్ నేతల ఇళ్ల దగ్గర దేవులాడుతున్నారు. రేపో మాపో సీన్ ఢిల్లీకి తరలబోతున్నది. అక్కడ ఒగదెగి, జాబితా వచ్చేసరికి పుణ్యకాలం కాస్తా గడిచిపోతుంది. చివరి నిముషంలో విమానం రెక్కలు పట్టుకొచ్చి వాలి, నామినేషన్ దాఖలు చేయకతప్పని పరిస్థితి. దాని వల్ల పార్టీ ఎంత నష్టపోతుందో, ఎన్ని ఇబ్బందులు ఎదుర్కోబోతుందో కాంగ్రెస్ పెద్దలకు ఎంత మాత్రం అర్థం కావడం లేదు. చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకోబోతున్నారు వారు. అది వారి ఖర్మ

నియోజకవర్గాల వారీగా చూస్తే, అందరి పరిస్థితి అస్పష్టమే. అయోమయమే! కావలిలో మాగుంట పార్వతమ్మ, కాటంరెడ్డి విష్ణువర్ధనరెడ్డిల మధ్య హోరాహోరీ పోరు నడుస్తున్నది. చివరకు మొగ్గు పార్వతమ్మ వైపే తూగవచ్చు. కానీ కావలిలోకి అల్లూరు నుంచి మూడు మండలాలు వచ్చి కలుస్తున్నాయి. వాటిలో ఆమెకు కనీసపాటి సంపర్కం లేదు. అల్లూరు ఎమ్మెల్యే విష్ణుకు మాత్రమే అక్కడ సంబంధాలు. తన సంగతి తేలే వరకు తన మండలాలలోకి పార్వతమ్మను అనుమతించడం లేదాయన. విష్ణుకు కూడా కావలికి వెళ్తే అదే పరిస్థితి.

ఎవరి దారి వారిదే

ఉదయగిరిలో బలవంతపు బ్రాహ్మణార్థంగా పోటీకి దిగుతున్నాడు మేకపాటి శేఖరరెడ్డి. ఆయనకు అక్కడ పోటీ ఎంత మాత్రం ఇష్టం లేదు. తెలుగుదేశం బలంగా వుండే కొండాపురం వంటి మండలాలు వచ్చి కలవడం, తన మద్దతుదారులు అధికంగా వుండే మర్రిపాడు, ఆత్మకూరు తరలిపోవడంతో, కష్టాలలో పడిపోయాడు శేఖర్‌రెడ్డి. ఆత్మకూరులో అవకాశం ఇస్తే, దాన్ని, దీన్ని కూడా గెలిపిస్తా అని మొత్తుకుంటున్నాడు. కానీ ఆయన మొర వినేవారు లేరు. విధిలేక ఉదయగిరిలో బలిదానానికి సిద్ధమౌతున్నాడు.

ఆత్మకూరు మీద జిప చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి కన్ను పడింది. అది ఆనం రామనారాయణరెడ్డికి ఎంత మాత్రం ఇష్టం లేదు. జిప చైర్మన్‌గానే తమను మించిపోతున్నవాడు, ఎమ్మెల్యే అయితే చేతికి దొరుకుతాడా అన్నది ఆయన భయం. దానితో గిరి, నేదురుమల్లి జనార్దనరెడ్డిని ఆశ్రయించి టిక్కెట్ ప్రయత్నాలు ముమ్మరం చేశాడు. తనకు ఖాయం అనే నమ్మకంతో ఈశాన్యం నుంచి ప్రచారం మొదలు పెట్టడానికి ముహూర్తం కుదుర్చుకొని వున్నాడు. అయితే రామనారాయణరెడ్డి మాత్రం ఇక్కడ నుంచి ఒక బిసిని ప్రతిపాదించాలని చూస్తున్నాడు.

వెంకటగిరిలో కొంత స్పష్టత వుంది. నేదురుమల్లి రాజ్యలక్ష్మమ్మకు పోటీ వచ్చేవారు ఎవరూ లేరక్కడ. కానీ ఆమె ఈసారి పోటీకి దిగుతారా లేక తమ కుటుంబంలో మరొకరికి అవకాశం ఇచ్చి, విశ్రాంతి తీసుకొంటారా అనే చర్చ నడుస్తున్నది.

సూళ్లూరుపేట వ్యవహారం బజారున పడింది. ఎమ్మెల్యే నెలవల సుబ్రహ్మణ్యం మీద స్థానిక కాంగ్రెస్ నేతలందరూ గుర్రుగా వున్నారు. ముఖ్యమంత్రి ఏ కారణం చేతనైనా జోక్యం చేసుకొంటే తప్ప సుబ్రహ్మణ్యానికి టిక్కెట్ వచ్చే అవకాశం లేదు. కానీ సర్వే నివేదికల అర్హత అని చెప్తున్న ముఖ్యమంత్రి, స్థానిక నేతలను కాదని ఏమీ చేయలేక పోవచ్చు. ఆయన స్థానంలో ఎవరు అన్నది ప్రశ్న. మాజీ ఎమ్మెల్యే పసల పెంచలయ్య వంటివారు చేస్తున్నది వృధా ప్రయాస. కోఆపరేటివ్

కొరవ 14వ పేజీలో

సోమిరెడ్డి దీక్షకు దౌర్జన్యంతో ముగింపు

జిల్లా తెలుగుదేశం అధ్యక్షుడు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఎన్నో రాజకీయ ఆశలతో తలపెట్టిన నిరసన దీక్షను పోలీసులు దౌర్జన్యపూరితంగా విరమింపచేశారు. సోమశిల రిజర్వాయర్ నుంచి కడప జిల్లాలో వైఎస్ స్నేహ బృందం, కుటుంబ సభ్యులు నిర్మించే పరిశ్రమలకు సీళ్లు తరలించడానికి ప్రభుత్వం జారీ చేసిన జిఓకు



దీక్షా శిబిరం వద్ద జీడ రవిచంద్రపై పోలీస్ దౌర్జన్యం.

నిరసనగా దీక్ష తలపెట్టాడు చంద్ర మోహన్‌రెడ్డి. ఈ నీళ్లకు ప్రత్యామ్నాయంగా సర్వేపల్లి రిజర్వాయర్‌కు నాలుగు టిఎంసిల సముద్ర జలాలను శుద్ధిచేసి, మంచి నీళ్లుగా మార్చి ఇస్తామని ఆ జిఓలో పేర్కొన్నారని; అయితే ఉప్పునీళ్లతో తమ పంట పొలాలు పాడు చేసుకోవాల్సిన ఖర్మ సర్వేపల్లి రైతులకు ఎందుకు పట్టాలన్నది సోమిరెడ్డి ప్రశ్న. అయితే ఆ సమస్య తీవ్రత కొద్ది కొద్దిగా ఆ వేడి ఎక్కు తుండడం గమనించిన జిల్లామంత్రి ఆనం రామనారాయణరెడ్డి, పోలీసు లను పురికొల్పి మూడవరోజు రాత్రి దౌర్జన్యపూరితంగా అరెస్టులకు పూనుకొన్నాడు. సర్వేపల్లి రేపటి అభ్యర్థి తానే కాబట్టి, ఈ చీకాకు సహించలేక పోయాడాయన. మంత్రి కాలితో చెప్తే చేతితో చేయడం అలవాటు చేసుకొన్న నెల్లూరు నగర పోలీ

కొరవ 14వ పేజీలో

అశ్రునివాళి



09-02-2009వ తేది అకస్మికంగా మరణించిన మా శంకర్‌రాజు కి (సింహపురి పబ్లిక్ స్కూల్) అశ్రునివాళి

యామినిచంద్ర రామకృష్ణారెడ్డి

కస్తూరిదేవి స్కూల్‌ను ముక్కలు ముక్కలుగా అమ్మేస్తారా?

కమిటీ చేతిలో వుంది కదా అని స్కూల్ ఆస్తులను జెవి.రెడ్డి అమ్ముకొని జేబులో వేసుకోవడం క్షమించరాని నేరం. కమిటీలో జి.వి.కె.రెడ్డి, మాగుంట పార్వతమ్మ వంటి పెద్దలుండీ చూస్తూ వూరుకోవడం బాధాకరం.

తన జీవితకాలంలోగా కస్తూరిదేవి విద్యాలయాన్ని హాంఫట్ అనిపించాలనే శపథం ఏదో పట్టినట్లున్నాడు జెవి.రెడ్డి గారు. పవిత్రమైన ఆ విద్యాసంస్థ స్థలాలను ముక్కలు ముక్కలుగా అమ్ముకొని తినే దుష్ట యజ్ఞాన్ని నిర్విఘ్నంగా కొనసాగిస్తున్నారు. స్కూల్ దక్షిణ భాగం స్థలాన్ని గతంలో కొందరు పెద్దలకు ధారాదత్తం చేయడం ఎంత వివాదాస్పదమైందో అందరికీ తెలుసు. న్యాయవివాదాల వల్ల చాలా సంవత్సరాల పాటు ఆ భూమిని తీసుకొన్నా ఏమీ చేయలేక అట్టే పెట్టుకొని వుండినారు ఆ పెద్దలు. అయితే జెవి.రెడ్డి గారు కమిటీ పెత్తనం తీసుకోగానే వారికి ధైర్యం వచ్చేసింది. రాత్రికి రాత్రి ఆ స్థలం చేతులు మారిపోవడం, కళ్యాణ మండపాలు నిర్మాణం



జెవిఆర్ పెట్రోల్ బంకులోకి కలుపుతున్న కస్తూరిదేవి స్కూల్ స్థలం.

కావడం జరిగిపోయింది. ఇప్పుడు తాజాగా ఆగ్నేయ భాగంలోని దాదాపు అరెకరా స్థలాన్ని కెవి.సుబ్బారెడ్డి పెట్రోల్ బంకుకు కలిపేశాడు. అంకణం ఆరేడు లక్షల రూపాయలు చేసే విలువైన స్థలం ఇది. ఎన్ని కోట్ల విలువ చేస్తుందో, అందులో జెవి.రెడ్డి గారికి ఎంత ముట్టిందో పరమాత్ముడికే ఎరుక.

తనకు ఏ మాత్రం సంబంధం లేని స్కూల్ మీద, బెజవాడ గోపాలరెడ్డి గారి అమాయకత్వాన్ని అడ్డం పెట్టుకొని పెత్తనం చేస్తున్నాడు జెవి.రెడ్డి. స్కూల్ సక్రమ నిర్వహణకు ఆ అవకాశాన్ని వాడుకొంటే ఎవరూ అభ్యంతరం చెప్పరు. కానీ పేనుకు పెత్తనం ఇస్తే తలంతా కొరికి పెట్టినట్లు, కమిటీ చేతిలో వుంది కదా అని స్కూల్ ఆస్తులను అమ్ముకొని జేబులో వేసుకోవడం మాత్రం క్షమించరాని నేరం. కమిటీలో

కొరవ 14వ పేజీలో



ఉపాధిహామీ పథకంలో కోట్ల రూపాయల స్వాహా!

"జిల్లాలో ఉపాధి హామీ పథకంలో భాగంగా విడుదలైన వందల కోట్ల రూపాయల నిధులను మండల స్థాయిలో విధులు నిర్వహించే ఎపిఓలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, సాంకేతిక సిబ్బంది, ఇందిరక్రాంతిపథం సభ్యులు, గ్రామపంచాయితీలు ఒక పథకం ప్రకారం స్వాహా చేశారు. ఈ వ్యవహారం సోషల్ ఆడిట్‌లో బయటపడ్డా బాధ్యులపై చర్యలు తీసుకొనేవారే లేరు."

నెల్లూరు జిల్లాలో ఉపాధిహామీ పథకంలో అవినీతి గతంలో తెలుగు దేశం ప్రభుత్వం చేపట్టిన పనికి ఆహార పథకానికి మూడింతలయ్యింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ప్రవేశ పెట్టిన జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం మొత్తానికి మరో స్వాహా పథకంలా తయారయ్యింది. గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు సంవత్సరంలో 100 రోజులు కూలీ పనులు కల్పించాలన్న లక్ష్యంతో ఈ పథకాన్ని ప్రవేశ పెట్టడం జరిగింది. అయితే ఈ పథకం ప్రారంభం నుంచే అనేక అవినీతి, అక్రమాలు చోటుచేసుకొన్నాయి. గత రెండు సంవత్సరాల నుంచి నెల్లూరు జిల్లాలో ఉపాధిహామీ పథకంపై నీలినీడలు కమ్ముకొన్నా అధికారుల్లో ఏమాత్రం స్పందన కానరావడం లేదు. జిల్లా స్థాయి అధికారుల్లో పర్యవేక్షణ కొరవడడం వలన క్రిందిస్థాయి సిబ్బంది అవినీతి, అక్రమాలకు అంతు లేకుండా పోయింది.

ఆరంభం నుంచే అవినీతి!

ఈ పథకం ప్రారంభ దశ నుంచి ప్రతిపక్షాలు అనేక సందేహాలు వ్యక్తం చేసినా రాష్ట్రప్రభుత్వం పట్టించుకోక పోగా కావాలనే ప్రతిపక్షాలు ఈ ఉపాధి హామీ పథకంపై అనవసర రాద్ధాంతం చేస్తున్నాయని రాష్ట్ర మంత్రులు పరస్పర ఆరోపణలకు దిగిన విషయం అందరికి తెలిసిందే. ఈ పథకానికి కేటాయించిన కోట్ల రూపాయల నిధులు దుర్వినియోగం జరుగుతున్న విషయం తెలుసుకొన్న జిల్లాస్థాయి అధికారులు నామమాత్రపు చర్యలతో సరిపెడుతున్నారు. నిధుల దుర్వినియోగానికి పాల్పడినవారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతోపాటు నిధులను రికవరీ చేస్తామని ప్రకటించిన అధికారులు ఆచరణలో విఫలమయ్యారు.

ఫిర్యాదులతో సోషల్‌ఆడిట్

ఉపాధిహామీ పథకంలో జరిగిన అవినీతి, అక్రమాలపై ప్రభుత్వానికి అధికంగా ఫిర్యాదులు వెళ్లడం వలన మండలస్థాయిలో సోషల్ ఆడిట్ చేయాలని ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో అప్రమత్తమైన అధికార యంత్రాంగం అన్ని మండల పరిషత్ కార్యాలయాల్లో ఉపాధిహామీ పథకానికి ఖర్చు చేసిన నిధులు, పనిచేసిన కూలీల జాబితాలపై ఆడిట్ నిర్వహించింది. ఈ సోషల్ ఆడిట్‌లో క్రిందిస్థాయి సిబ్బంది చేసిన అవినీతి, అక్రమాలు భారీస్థాయిలోనే వెలుగులోకి వచ్చాయి. అవినీతి, అక్రమాలకు పాల్పడిన సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని సిఫార్సు చేసినా రాజకీయ లోక్యం కారణంగా కొంతమంది అవినీతిపరులపై చర్యలు తీసుకోకుండా వేరే మండలానికి బదలీచేసి చేతులు దులుపుకొన్నారు అధికారులు.

గోల్మాల్ జరిగిందిలా!

గ్రామాలలో నివాసంలేని వారి పేర్లు, మరణించిన వారి పేర్లను జాబ్ కార్డులో చేర్చి ఉపాధిహామీ పథకంలో కూలీ పనులు చేసినట్లు రికార్డులు తయారుచేసి కోట్ల రూపాయల నిధులు స్వాహా చేశారు. మండలస్థాయిలో విధులు నిర్వహించే ఎ.పి.ఓ, ఫీల్డ్ అసిస్టెంట్లు, సాంకేతిక సిబ్బంది, కొంతమంది సంఘబంధం సభ్యులు, సర్పంచ్‌లతో కుమ్మక్కై అవినీతి, అక్రమాలకు పాల్పడినట్లు ఎన్నో సాదృశ్యాలు ఇటీవల జరిపిన సోషల్ ఆడిట్‌లో వెలుగు చూశాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమలు చేస్తున్న ఈ పథకానికి అన్ని పథకాల మాదిరిగానే అధికారులు, రాజకీయ నాయకుల అండదండలతో తూట్లు పొడుస్తున్నారు.

కోట్ల రూపాయల నిధులు

ప్రస్తుతం జిల్లాలోని అన్ని శాఖలకంటే ఈ పథకాన్ని అమలుచేస్తున్న జిల్లా నీటి యాజమాన్య సంస్థ వద్ద అధికశాతం నిధులు వున్నాయి. ఉపాధిహామీ పథకం అమలుకు నిధుల కొరత లేకుండా పుష్కలంగా నిల్వలు వున్నాయి. 2007-2008 సంవత్సరంలో మొత్తం 111.63 కోట్ల రూపాయలు, 2008 - 2009 సంవత్సరానికి సంబంధించి జనవరి వరకు 83.81 కోట్ల రూపాయలు విడుదలైనాయి. ఈ నిధులలో 2007-2008 సంవత్సరంలో జిల్లాస్థాయిలో 2.35 కోట్లు, మండలస్థాయిలో 56.46 కోట్లు ఇతర చెల్లింపులు మరో 20.60కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగింది. 2008 - 2009 సంవత్సరంలో జిల్లాస్థాయిలో 75లక్షలు, మండలస్థాయిలో 58.10 కోట్లు, ఇతర చెల్లింపుల క్రింద 17కోట్ల రూపాయలు ఖర్చు చేశారు.

అధికారులు చూపుతున్న లెక్కలకు గ్రామీణ ప్రాంతాలలో చేసిన పనులకు చాలా వ్యత్యాసం వుంటుంది. చేసిన పనులనే మళ్లీ చేసి నిధులు స్వాహా చేస్తున్న సంఘటనలు కూడా చాలా వున్నాయి. గ్రామాలలో కాల్వలు, చెరువులకు పేర్లు మార్పు చేసి ఎం.బుక్‌లలో నమోదు చేస్తున్నారు. సాంకేతిక సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లు ఇటువంటి అవకతవకలకు ఎక్కువగా పాల్పడుతున్నారు. ఇప్పటివరకు 3,03,783 కుటుంబాల వారికి 4,22,659 జాబ్ కార్డులు జారీ చేయడం జరిగింది. గత రెండు సంవత్సరాలకు సంబంధించి 34,375 పనులకు పరిపాలనా అనుమతి లభించింది. ఈ పనులకుగాను 393.88 కోట్ల రూపాయలు కేటాయించారు. 136.26 కోట్లరూపాయలతో పనులు చేపట్టారు.


చేసిన పనులెన్ని?

కేవలం 75.04 కోట్ల రూపాయలు ఖర్చుచేసి 9,748 పనులు పూర్తి చేయగలిగారు. పై పనులు, నిధులు ఖర్చు చేసిన విషయాలను పరిశీలిస్తే ఈ పథకం పట్ల అధికారులు ఎంత చిత్తశుద్ధితో వ్యవహరిస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. ఆమోదం పొందిన పనులలో 3వవంతు కూడా పూర్తి చేయలేక పోయారు. ఈ పథకం ప్రారంభదశలో రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన అనుభవాలను దృష్టిలో వుంచుకొని అవసరమైన కూలీలకు ఉపాధి కల్పించడంతోపాటు చేపట్టే పనులపై సృష్టమైన పర్యవేక్షణ కోసం గ్రామానికి, కూలీలకు ఉపయోగపడే ఆస్తులను ఏర్పాటు చేసేందుకు ఈ పథకం అమలు విధానంలో రాష్ట్ర ప్రభుత్వం కొన్ని మార్పులు చేపట్టింది.

గ్రామాల్లో ముఖ్యమైన పనులు గుర్తించాలని మండలస్థాయి అధికారులను ఆదేశించింది. అయితే అధికారులు మాత్రం మండల కేంద్రాన్ని విడిచి గ్రామాలకు వెళ్లకుండానే పంచాయితీ సర్పంచ్‌లు, పంచాయితీ కార్యదర్శులను మండల కేంద్రానికి పిలిపించి పనుల వివరాలు సేకరించుకొంటున్నారు. జాబ్‌కార్డులు జారీ చేయడంతో నిబంధనలు ఉల్లంఘిస్తున్నారు.

జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా కాల్వలు, చెరువుల పనులతోపాటు పండ్లతోటల పెంపకం ఇందిరమ్మ చెరువుల మరమ్మతు పనులు కూడా చేస్తున్నారు. అలాగే జిల్లా పరిషత్, మండల పరిషత్ నిధుల ద్వారా సి.సి.రోడ్లు, మెటల్‌రోడ్ల నిర్మాణ పనులు కూడా ఈ పథకం ద్వారానే చేపడుతున్నారు. ఇప్పటివరకు ఈ పథకం ద్వారా పనులలో ఉదయగిరి నియోజకవర్గ పరిధిలోని వింజమూరు మండలంలో 6 కోట్ల రూపాయల పనులు జరగ్గా, ఉదయగిరి మండ

తొలివారం 14వ పేజీలో




పనులెలా చేసినా పైసలిచ్చేస్తారు.



అవినీతికి సహకారమందించే నెల్లూరులోని డ్వామా కార్యాలయం.

విచారణ జరిపిస్తాం!

జిల్లాలో అమలవుతున్న జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో అవినీతి, అక్రమాలకు పాల్పడిన కొందరిపై చర్యలు తీసుకోవడం జరిగింది. నిధులు దుర్వినియోగానికి సంబంధించి కూడా కొంత నగదు రికవరీ చేశాం. వివిధ మండలాల్లో జరిగిన అవకతవకలపై




పూర్తిస్థాయి విచారణ జరిపించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. బాధ్యులను ఎవరిని కూడా ఉపేక్షించే ప్రశక్తేలేదు.

రామచంద్ర,
జిల్లా పథక సంచాలకులు, జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం.

సర్వం అవినీతిమయం!

జిల్లాలో అమలవుతున్న జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో అడుగడుగున అవినీతి, అక్రమాలు జరుగుతున్నాయి. ఈ పథకం నిధులు దుర్వినియోగం వెనుక అధికారపార్టీకి చెందిన నేతల హస్తం వుంది. ప్రజాప్రతినిధులు, జిల్లాస్థాయి అధికారులకు నిధులు దుర్వినియోగం గురించి తెలిసినా కూడా ఎవరిపైనా చర్యలు తీసుకోవడం లేదు.



బీద రవిచంద్ర,
తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడు.



కాంగ్రెస్‌పార్టీలో అనుబంధ విభాగమైన ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్‌గా నియమితుడైన బాలసుధాకర్‌ను అభినందిస్తున్న మహిళా మంత్రి రాజ్యలక్ష్మమ్మ, ప్రక్కన పార్టీ నాయకులు ఉడతా వెంకట్రావ్, చెంచలబాబు, రము, కోటీశ్వరరెడ్డి, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి తదితరులు.



నెల్లూరు జెండావీధిలో జరిగిన ప్రజారాజ్యం పార్టీ పతాకావిష్కరణ కార్యక్రమంలో మాట్లాడుతున్న జకీర్‌హుసేన్. ప్రక్కన ఆ పార్టీ నాయకులు ముంగమూరు శ్రీధరకృష్ణారెడ్డి, వేములపాటి అజయ్, బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి.

ఇందిరమ్మ ఇళ్లకు బిల్లులు చెల్లించరేమి?

ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి బిల్లు చెల్లింపులో గృహనిర్మాణశాఖ అధికారుల తీరుపై విసిగిపోయిన లబ్ధిదారులు ఎఇ ఉదయభాస్కర్‌ను, ఎంపిడివో ఇందిరమ్మను నిలదీసిన సంఘటన కలువాయి మండలంలో చోటు చేసుకొంది. మండలంలోని తోపుగుంటకు చెందిన ఇందిరమ్మ ఇళ్లను నిర్మించుకొంటున్న లబ్ధిదారులు బిల్లుల కోసం చాలా కాలం నుంచి తిరుగుతున్నా అధికారులు పట్టించుకోక పోవడంతో అధికారుల వద్దకు వచ్చి దుమ్ముదులిపేశారు. అసలు మీరు మాకు బిల్లులు ఇస్తారా? లేదా చెప్పండి. మీ వలన బిల్లులు రాక నిర్మాణాలు సగంలో నిలచిపోయి అవస్థలు పడుతున్నాం. ఇక ఊరుకోం తాడో పేడో తేల్చుకుంటామని ఆగ్రహించడంతో చేతులెత్తేసిన ఎఇ, ఎంపిడివో చెపితే ఇస్తామని అనడంతో తోపుగుంట గ్రామస్తుల ఆగ్రహం కట్టలు తెచ్చుకొంది.

కలువాయిలో అధికారులను నిలదీసిన లబ్ధిదారులు

డిఆర్‌డిఏ పిడికి ఎఇ, ఎంపిడివో వ్యవహారశైలిపై ఫిర్యాదు చేశారు. తమ అకౌంట్‌లో నిధులున్నా డ్రా చేయనివ్వడం లేదని, ఇలాగైతే తమ ఇళ్లు ఎప్పటికి పూర్తికావాలని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

పైపులైను ధ్వంసం

ఎంకిపెళ్లి సుబ్బిచావు కొచ్చినట్లుగా వుంది. కృష్ణాపట్నం పోర్టు 'చుట్టుప్రక్కల ప్రాంతాలలో నివసించే ప్రజల పరిస్థితి. ఇప్పటికే పోర్టు ఏర్పాటు, పవర్ ప్రాజెక్టుల నిర్మాణానికి పేదల నుంచి తీసుకొన్న భూములకు నష్టపరిహారం చెల్లించకపోవడంతో అల్లాడిపోతున్న ఈ ప్రాంతవాసులకు నిర్మాణ సంస్థల తీరువలన కడగండ్లు తప్పడం లేదు. అక్కడ నిర్మించబోతున్న నాలుగు వేల మెగావాట్ల విద్యుత్ ప్రాజెక్టుకు సంబంధించిన పనుల్లో మంచినీటి పైపు

తొరవ 14వ పేజీలో

ముత్తుకూరు రైతుకు తెగుళ్ల బాధ!

ముత్తుకూరు మండలంలోని రైతులు వరికి సోకుతున్న తెగుళ్ల కారణంగా దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. రోజురోజుకు అధికమవుతున్న తెగుళ్లు ఒకవైపు, మందులు వాడినా అవి పనిచేయక పోవడంతో ఖర్చులు పెరిగి ఆర్థికంగా చితికిపోతున్నారు రైతులు. వరి పైరుతోపాటుగా వేరుశనగ పండించే రైతులకూ తెగుళ్ల బాధ తప్పడం లేదు. మండలంలోని నారికేళ్లపల్లి, దమ్మాయిపాళెం, మల్లూరు, ముత్తుకూరు, కృష్ణాపట్నం తదితర ప్రాంతాలలో పచ్చని పైరులు ఈ తెగుళ్ల కారణంగా నాశనమైపోతున్నాయి. అగ్గి తెగులు విపరీతంగా సోకుతుండడంతో పైరు నల్లగా మారిపోతున్నది. పైరు కోతకొచ్చే దశలో అధికమైన తెగుళ్ల వలన అసలే అంతంత మాత్రంగా వున్న రైతుల స్థితి మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్లుగా వుంది. పెట్టుబడులు అధికమైనా శనగకు మంచి దిగుబడి వస్తుందన్న ఆశతో పలువురు రైతులు నగానట్రా కుదువపెట్టి మరీ దేవాలయ భూములలో వేరుశనగ పంటను వేశారు. తెగుళ్లతో ఆ రైతుల ఆశలు అడియాసలయ్యాయి. చేసిన అప్పు ఎలా తీర్చాలా అన్న దీనస్థితిలో వున్నారు. రైతులు వేసిన పంటలకు పెద్ద ఎత్తున తెగుళ్లు సోకుతున్నా

సలహాలివ్వని వ్యవసాయాధికారులు

వాటిని అరికట్టేందుకు రైతులకు తగిన సూచనలు, సలహాలు ఇవ్వాల్సిన వ్యవసాయాధికారులు ఆ దిశగా ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. తమ స్థితిని గమనించైనా అధికారులు పంటపొలాలను పరిశీలించాలని వారు కోరుకొంటున్నారు.

రసకందాయంగా ఆత్మకూరు రాజకీయం!

ఎన్నికల వాతావరణం అంతటా నెలకొన్న దశలో ఆత్మకూరు నియోజకవర్గ రాజకీయాలు రసకందాయంలో పడుతున్నాయి. పలు పార్టీల నాయకులు ఆత్మకూరు నియోజకవర్గం నుంచి ఎన్నికల గోదాలోకి దిగేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేసుకొంటున్నారు. ఇక్కడ కాంగ్రెస్‌కు సిట్టింగ్ ఎమ్మెల్యే లేకపోవడంతో ఆ పార్టీలోని అతిరథ మహారథులు పలువురు నియోజకవర్గం నుంచి పోటీచేయాలని ఉవ్విళ్లూరుతున్నారు. ఎందరు పోటీచేయాలని భావిస్తున్నా కాంగ్రెస్ అభ్యర్థి ఎవరనేది ఇప్పు

పోటీ చేసేదెవరని ప్రతిఒక్కరిలో ఉత్కంఠత.

డిప్పుడే తేలేలాలేదు. మరోవైపు స్వతంత్ర ఎమ్మెల్యేగా వున్న కొమ్మి లక్ష్మయ్య నాయుడు తెలుగుదేశం పార్టీలో చేరడంతో ఆయన వచ్చే ఎన్నికలలో టిడిపి తరపున అభ్యర్థిగా పోటీలో నిలవనున్నారు. ఇక క్రొత్తగా ఏర్పడిన ప్రజారాజ్యంపార్టీకి జిల్లా కన్వీనర్‌గా వ్యవహరిస్తున్న శాసనమండలి సభ్యుడు బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డికి సొంత ప్రాంతం కావడంతో ఆయన అవసరమైతే ఈ ప్రాంతం నుంచి ఎన్నికల బరిలో నిలవాలని సిద్ధంగా వున్నాడు. మరోవైపు

తొరవ 14వ పేజీలో



బిజెపినేత స్వర్గీయ సిహెచ్.రామకృష్ణారెడ్డి 10వ వర్థంతి సందర్భంగా నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులందజేస్తున్న ఆ పార్టీ నేతలు సురేష్‌రెడ్డి, సురేంద్రరెడ్డి. ప్రక్కన కార్పొరేటర్ కప్పిర శ్రీనివాసులు, బిజెపి నగరనేత మండ్ల ఈశ్వరయ్య

ఇళ్లు కట్టకుండానే నిధుల స్వాహా!

ముదివర్తిలో ఇందిరమ్మ పథకం ప్రగతిది.

పేదల కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ఇప్పుడు ఆ పేదలకే పుట్టెడు కష్టాలను మిగులుస్తున్నది. లబ్ధిదారులకు తెలియకుండానే గృహనిర్మాణం పూర్తయినట్లు రికార్డుల్లో చూపించి నిధులు దిగమింగిన స్వాహాపర్వం విడవలూరు మండలం ముదివర్తి గ్రామంలో చోటుచేసుకొన్నది. ఈ గ్రామానికి మొత్తం 746 పక్కాఇళ్లు మంజూరయ్యాయి. వీటిలో చాలా ఇళ్ల నిర్మాణాలు పూర్తికాలేదు. ఒకవైపు గృహనిర్మాణాలు పూర్తయినట్లు చూపి నిధులు దిగమింగిన విషయం ఆలస్యంగా తెలుసుకొన్న లబ్ధిదారులు గగ్గోలు పెడుతున్నారు. కొందరు ఛోటా నేతలు పేదల వద్దకు వచ్చి అన్ని ఖర్చులు తామే భరించి ఇంటిని నిర్మించి ఇస్తామని చెప్పి పలువురిని నమ్మబలికారు. వారి మాటలు నమ్మిన దళితులకు నేడు దిక్కు తోచని స్థితి ఎదురైంది. సాధారణంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ఇంటర్నెట్‌లో వుంచిన

తొరవ 14వ పేజీలో

బాష్పాంజలి - అష్టమవర్థంతి



శ్రీమతి అక్కిరాజు బాలక్ష్మి

జననం: 10-03-1936 మరణం: 14-02-2001

భర్త : A.T. శ్రీనివాసరావు
Retd. HOD, V.R.C, Nellore

కుమారుడు : A. వెంకటరమణ, M.Tech
Deputy Director, IMU, Chennai.

కోడలు : A. సుష్మ, B.Tech,

కుమార్తెలు : R.S. భువనేశ్వరి, MA MEd.,
K. జానకి, MSc., BEd.,
T. పద్మజ, MSc, Phd.,

అల్లుళ్లు : Major General R.S. Kumar, CEO, NSDI
Dr. K.V.L.N. Rao, BSc., MBBS
TVSH. Prasad, M.S. Phd.,U.S.A

మనుమలు : K. ధీరజ్, 2nd year MBBS
A. విశ్వక్సేన్

మనుమరాళ్లు : M. కామాక్షి, BA., MBA (USA)
R. సంధ్య, B.Tech (USA)
R. నిష్ణప్రియ, 1st year B.Tech
J. జ్యోత్స్న, B.Tech (USA)
A. ఋతిక, T. శ్రావ్య, T. సౌమ్య



నెల్లూరులో జరిగిన రత్నం డిగ్రీ కాలేజ్ వార్షికోత్సవంలో మాట్లాడుతున్న కార్పొరేషన్ కమీషనర్ టి.ఎస్.ఆర్.ఆంజనేయులు. వేదికపై కాలేజ్ సెక్రటరీ కె.వేణుగోపాల్, ప్రిన్సిపల్ కె.రాధాకృష్ణమూర్తి వున్నారు.



హాస్టళ్లలో చదువుకొనే విద్యార్థుల ఉపయోగార్థం వివిధ వస్తువులతో కూడిన కిట్‌ను చెన్నై రోటరీ క్లబ్ తరపున అందజేస్తున్న ప్రముఖ కాంట్రాక్టర్ వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి.

కూలీల కోసం వేలంపాట!

ఏదైనా క్రొత్త, పాత వస్తువులు, ఉత్సవాల సందర్భంగా దేవుడికి సంబంధించిన ప్రసాదాలను వేలం వేయడం ఆనక్తిగలవారు వాటిని అధికధర చెల్లించి వేలంపాటను సొంతం చేసుకోవడం చూస్తుంటాం. కానీ కూలీలను టోకున వేలం పాటలో 45 వేలరూపాయలకు సొంతం చేసుకోవడం అనేది ఎక్కడా వినని, చూడని ఘటన. సమా

డిమాండ్ అట్లావుంది.

జం నివ్వెరపోయే ఈ ధోరణి పొదలకూరు మండలం నూరాయపాళెంలో చోటు చేసుకొంది. ఆ గ్రామానికి ఆనుకొని వుండే కాలనీలో ఫిబ్రవరి 3వ తేది రాత్రి కూలీల కోసం పెద్దఎత్తున వేలం పాట నిర్వహించారు. కూలీలకు ప్రస్తుతం డిమాండ్ వున్న సంగతి తెలిసిందే. రకరకాల పనులకు కూలీలు దొరక్క ఇబ్బంది పడుతున్నారు. ఈ పరిస్థితులలో కూలీలను సప్లైచేసే మేస్త్రీలు ఐదుగురు పోటీపడి వేలం పాట నిర్వహించారు. 100 రూపాయలతో ప్రారంభమైన దేవునిపాట చివరకొచ్చేసరికి 45వేల రూపాయలు పలికింది. పోటీపడ్డ ఐదుగురు మేస్త్రీలలో ఒక మహిళా మేస్త్రీ అధికమొత్తం చెల్లించి వేలంపాటను సొంతం చేసుకోవడం విశేషం. ఇక నుంచి ఏడాది పాటు ఈ కాలనీకి చెందిన కూలీలు ఆమె చెప్పిన చోట పనులకు వెళ్లాల్సి వుంటుంది. ఇతరులు పిలిచే పనులకు, వేరే వారి దగ్గర పని చేయరాదనేది వీరి నిబంధన. ప్రతి ఏడాది ఇలాంటి వేలం పాట జరుగుతుందని, వచ్చే మొత్తంతో గ్రామస్తులందరూ కలసి అవసరాలకు ఖర్చు చేసుకొంటారట. వేలంపాట జరిపినా, ఆ వేలం పాట పాడుకొన్నవారు కూలీలకు వారికి రావాలసిన కూలీ మాత్రం చెల్లిస్తారట. దాన్ని బట్టి కూలీలకున్న డిమాండ్ అవగతమవుతున్నది.



నెల్లూరు మోడరన్ కంటి ఆస్పత్రిలో జరిగిన డయాబెటిక్ రెటినోపతి సదస్సులో మాట్లాడుతున్న డాక్టర్ ఉర్లిక్ ఉజిల్లా నెల్సన్. ప్రక్కన డాక్టర్ భారతి, డాక్టర్ శ్రీధర్‌రెడ్డి.

హాస్టల్ విద్యార్థుల ఆకలికేకలు!

నిత్యావసర వస్తువుల ధరలు పెరగడం విద్యార్థుల పాలిట శాపంగా మారింది. దీనిని సాకుగా చూపి మధ్యాహ్న భోజన నిర్వాహకులు విద్యార్థులకు పెట్టే ఆహారంలో కోత విధిస్తున్న

సంగం మండలంలో సంగతిది!

పరిస్థితి సంగం మండలంలో చోటు చేసుకొంటున్నది. మండలంలో 50 ప్రాథమిక పాఠశాలలు, ఏడు ఉన్నత పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలవుతున్నది. ప్రాథమిక పాఠశాలల్లో 3094 మంది, ఉన్నతపాఠశాలల్లో 1801 మంది, గాంధీజన సంఘం లోగల ఉన్నత పాఠశాలలో 180 మంది పిల్లలు మధ్యాహ్న భోజనం చేస్తున్నారు. భోజన నిర్వాహక ఏజన్సీలు నిత్యావసర వస్తువుల ధరలన్నీ పెరిగాయంటూ ఆహారంలో కోత విధించి తక్కువగా ఆహారాన్ని అందిస్తుండడంతో మండలంలోని విద్యార్థులు అర్ధాకలితో అలమటిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా భోజనం పెట్టాల్సిన ఏజన్సీ నిర్వాహకులు ఇష్టానుసారం తమకుతోచిన వాటిని తక్కువగా వండి పెడుతుండడంతో పలువురు విద్యార్థులు కడుపు మాడ్చుకోవాల్సిన

తరువ 14వ పేజీలో

వంతెన ప్రారంభోత్సవానికి రాజకీయం అడ్డంకి!

ఆత్మకూరు నియోజకవర్గంలో చోటు చేసుకొన్న రాజకీయాల ప్రభావం ప్రారంభోత్సవాలపై పడింది. సంగం మండలంలోని బీరాపేరు వాగుపై రెండు కోట్ల వ్యయంతో వంతెన నిర్మించారు. వంతెన పూర్తయి ఆరు నెలలు కావస్తున్నా ఇంతవరకు అధికారికంగా ప్రారంభోత్సవం జరగలేదు. ఈ వంతెన ఆత్మకూరు నియోజకవర్గ పరిధిలో వుండడంతో ప్రారంభోత్సవానికి ప్రోటోకాల్ ప్రకారం స్థానిక శాసనసభ్యుడిని ఆహ్వానించాలి. కానీ మంత్రి ఆనం

బీరాపేరుపై నిర్మాణం పూర్తయ్యి ఆరునెలలు

రామనారాయణరెడ్డికి, ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్యనాయుడికి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటున్న తరుణంలో ఎవరిని పిలిస్తే ఎవరికి కోపం వస్తుందోనన్న భయంతో ఆర్‌అండ్‌బి అధికారులు అసలు ప్రారంభోత్సవాన్ని మానేశారు. దీంతో వంతెనపై రాకపోకలు జరుగుతున్నా ప్రారంభోత్సవానికి నోచుకోలేదు. ప్రారంభోత్సవానికి ఏర్పాటు చేయాల్సిన శిలాఫలకం కోసం నిర్మించిన దిమ్మె మాత్రం దిష్టి

తరువ 14వ పేజీలో



దయలేని ప్రభుత్వ డాక్టర్లు!



పెద్దాస్పత్రిలో సర్టిఫికేట్ల కోసం పడిగాపులు కాస్తున్న వికలాంగులు.

వికలాంగుల సర్టిఫికేట్ కోసం పెద్దాసుపత్రికి వచ్చే వికలాంగులు వైద్యులు, సిబ్బంది నుంచి పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రతి మంగళవారం జిల్లా నలుమూలల నుంచి వందలాది మంది వికలాంగులు పెద్దాసుపత్రికి సర్టిఫికేట్ల కోసం వస్తారు. ఉదయం నుంచి రాత్రి తొమ్మిది గంటల వరకు సర్టిఫికేట్ల కోసం పడికాపులు కాస్తారు. సర్టిఫికేట్లు జారీచేసే వైద్యులు తమపట్ల మరీ చులకనగా వ్యవహరిస్తున్నారని వికలాంగులు వాపోతున్నారు. చెవులు వినిపించని వారిని చూసే డాక్టర్ ఎప్పుడు వస్తాడో తెలియని పరిస్థితి ఇక్కడ వుంది. మామూలుగా ఈ విభాగంలో వుండే డాక్టర్లు ఉదయం తొమ్మిది గంటల నుంచి మధ్యాహ్నం 11 గంటల వరకు సీటులో కూర్చొని సర్టిఫికేట్లు జారీ చేయాలి. కానీ గంట కూడా కూర్చోవడం లేదు. ముందుగా డాక్టర్ల ఏజెంట్లకు లంచమిచ్చిన వారిని చూసి ఏదో ఒక సాకు చెప్పి వెళ్లి పోతున్నాడు. వీళ్లను నియంత్రించే వాళ్లు లేక పోవడంతో వికలాంగులు బతుకు జీవుడా అంటూ మరుసటి వారం మళ్లీ దూరాభారం నుంచి రాక తప్పడంలేదు. డాక్టర్లు ప్రతిరోజూ చీము, రక్తం చూసి చూసి స్పందన లేకుండా తయారుకావచ్చు. మరీ హృదయం లేని వారైతే ఎలా?

సర్టిఫికేట్ల కోసం వికలాంగుల పాట్లు



నెల్లూరు గాంధీబొమ్మ వద్ద సోమశిల జలాల అక్రమ తరలింపును నిరసిస్తూ నిరవధిక నిరాహారదీక్ష శిబిరంలో మాట్లాడుతున్న చంద్రమోహన్‌రెడ్డి. వేదికపై ప్రసన్నకుమార్‌రెడ్డి, జక్కావెంకయ్య, ఆంజనేయరెడ్డి, బల్లి దుర్గాప్రసాద్ తదితరులు.

జిల్లా ప్రయోజనాలు పీట్టని కాంగ్రెస్‌నేతలు!

సోమశిల జలాల అక్రమ తరలింపును నిరసిస్తూ తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి నిరవధిక నిరాహారదీక్షకు పూనుకొన్నారు. గాంధీబొమ్మ సెంటర్‌లో ఏర్పాటు చేసిన వేదిక వద్ద ఫిబ్రవరి 9వ తేదీ 11 గంటలకు ఆయన దీక్షకు కూర్చొన్నాడు. సిపిఎం సీనియర్ నాయకులు జక్కా వెంకయ్య చేతులమీదుగా ప్రారంభించిన ఈ దీక్షా శిబిరానికి పలువురు రాజకీయ పార్టీల నేతలు హాజరై మద్దతు తెలిపారు. జక్కా వెంకయ్య ప్రారంభోపన్యాసం చేస్తూ జిల్లా ప్రజానీకానికి, రైతాంగానికి తీవ్ర నష్టం కల్గించే సోమశిల జలాల తరలింపును నిరసిస్తూ చేపట్టిన ఈ దీక్షను గురించి మంత్రి ఆనం రామనారాయణ, శాసనసభ్యుడు వివేకానందరెడ్డి వ్యంగ్యంగా మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండించారు. జిల్లా ప్రజానీకం

నిరాహార దీక్షా శిబిరంలో నిప్పలు చెరిగిన సోమిరెడ్డి.

ఏమైనా పర్వాలేదన్నట్లు కాంగ్రెస్ నాయకులు ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. నిరాహారదీక్ష చేపట్టిన సోమిరెడ్డి కాంగ్రెస్ నాయకుల తీరును తన సహజ శైలిలో వ్యంగ్యోక్తులు, చలోక్తులతో తీవ్రంగా దుయ్యబట్టారు. రాష్ట్రంలో రాజశేఖర్‌రెడ్డి పాలన తిక్క పాలనంటూ ఆయన ఏం చేసినా అడిగే నాయకులు పార్టీలో లేకపోవడం సిగ్గుచేటన్నారు. జిల్లా ప్రజానీకానికి అన్యాయం చేస్తూ, అక్రమంగా నీటిని తరలిస్తుంటే అడ్డుకోవాల్సిన మంత్రి, శాసనసభ్యులు దానిని సమర్థించడం సిగ్గుచేటన్నారు. ఆనం సోదరులు తాను చేపట్టిన నిరవధిక నిరాహారదీక్ష గురించి వ్యంగ్య వ్యాఖ్యలు చేయడాన్ని ప్రస్తావిస్తూ ఆనాడు తలకు పిస్టల్ గురిపెట్టుకొన్న విషయాన్ని రామనారాయణరెడ్డి మర్చిపోయినట్లున్నాడు. ప్రజల కోసం ఎంతటి త్యాగానికైనా నేను

తొరవ 14వ పేజీలో

బట్టేపాటికి యువరాజ్యం!

ప్రజారాజ్యం పార్టీలో యువజన విభాగం యువరాజ్యం జిల్లా అధ్యక్షునిగా ఇందుకూరుపేటకు చెందిన బట్టేపాటి నరేంద్రరెడ్డిని నియమించారు. బట్టేపాటి నరేంద్రరెడ్డి చిరంజీవి అభిమాని. ఆయన సినిమాలకు జిల్లాలో డిస్ట్రిబ్యూటర్‌గా కూడా వ్యవహరించే వారు. పైపెచ్చు మాజీ ఎమ్మెల్యే జె.కె.రెడ్డి మేనల్లుడు కూడా. చిరంజీవి



రాజకీయాల్లోకి రావడంతో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి ప్రజారాజ్యంలో చేరారాయన. యువరాజ్యం రాష్ట్ర అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్‌తో కూడా ఈయనకు సన్నిహిత సంబంధాలున్నాయి. ప్రజారాజ్యం పార్టీ జిల్లా కార్యవర్గంలో కూడా బట్టేపాటి కార్యవర్గ సభ్యునిగా వున్నారు. ఈయనకు జిల్లా స్థాయి పదవి రావడంతో స్వగ్రామం ఇందుకూరుపేటలోనూ ఆయన పార్టీ ఇన్‌ఛార్జ్‌గా వున్న కోవూరులోనూ అభిమానుల బాణసంచా మోతతో గ్రామస్థుల చెవులు చిల్లులు పడ్డాయి.

పెద్దాస్పత్రిలో భోజన కాంట్రాక్టర్ హవా!



పెద్దాసుపత్రిలో పెడుతున్న భోజనం ఇన్‌సెట్‌లో ఎలా వుందో చూడండి.

నెల్లూరు పెద్దాసుపత్రిలో చికిత్స పొందే రోగులకు భోజనాన్ని సరఫరా చేస్తున్న కాంట్రాక్టర్‌కు ఎదురేలేకుండా పోయింది. ఆసుపత్రిలో భోజనం సరిలేదని శాసనసభా అంచనాల కమిటీతో పాటు పెద్దాసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ అయిన జిల్లా పరిషత్ ఛైర్మన్ కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఎన్నోసార్లు మొత్తుకొన్నా భోజనంలో కాసింతైనా మార్పు రావడం లేదు. పెద్దాసుపత్రిలో చికిత్స పొందే ఒక్కో రోగికి 20 రూపాయల చొప్పున ప్రభుత్వం విడుదల చేస్తుంది. ఎంత తక్కువ అనుకొన్నా ప్రతిరోజు 180 మంది రోగులకు తగ్గకుండా ఇన్‌పేషెంట్లు పెద్దాసుపత్రిలో వుంటారు. వీరికి ఉదయం మూడు ఇడ్లీలు, 100 మిల్లీలీటర్ల పాలు లేకుంటే బ్రెడ్ ఇవ్వాలి. మధ్యాహ్నం 600 గ్రాముల అన్నం లేదంటే 200 గ్రాముల పుల్కా పెట్టాలి. మెనులో సాంబారు, కోడిగుడ్డు, పెరుగు వున్నాయి. రాత్రిపూట 450 గ్రాముల అన్నం లేదంటే 200 గ్రాములు పుల్కా పెట్టాలి. కానీ పెద్దాసుపత్రిలో గత

రోగుల కడుపుమాడుస్తూ 13ఏళ్లుగా ఆమెకే కాంట్రాక్ట్

13ఏళ్లుగా చక్రం తిప్పే భోజనం సరఫరాచేసే కాంట్రాక్టర్ అన్నపూర్ణమ్మ రేషన్‌షాపుల్లో ఇచ్చే రెండు రూపాయల బియ్యంతో వండిన చిమిడి అన్నం, నీళ్ల సాంబారు మూడు పూటలా మార్పు కుండా పెడుతుంది. నోట్లో పెట్టుకొం

తొరవ 14వ పేజీలో

మహిళల మేలుకోరే పెన్షన్లు!

అభయహస్తం పథకం ప్రారంభోత్సవ వేదలో రాజ్యలక్ష్మి

రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారిత సాధించేందుకు స్వయం సహాయక సంఘంలో సభ్యులుగా వుండి 60 ఏళ్లు దాటిన మహిళలకు ఇందిరాక్రాంతి పథం పింఛను, అభయహస్తం (భీమాపథకం) ప్రవేశ పెట్టిందని రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మమ్మ చెప్పారు. 7వ తేదీ కస్తూరిబా కళాక్షేతంలో జరిగిన అభయహస్తం పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలోని కోటి 25 లక్షల మంది మహిళలు స్వయం సహాయక సంఘాలలో సభ్యులుగా వున్నారు. వారందరికీ ఆర్థిక స్వావలంబన కల్పిస్తూ 60 సంవత్సరాల వయసు దాటిన మహిళా సభ్యులకు నెలకు 500 రూపాయల నుంచి 2500 రూపాయల వరకు పింఛను ఇస్తారు. ఈ సంఘాలలోని సభ్యులు ఎవరైనా సహజంగా మరణిస్తే 30వేలు, ప్రమాదవశాత్తు మరణిస్తే 70వేలు ప్రభుత్వం ఇస్తుందన్నారు. ఈ పథకం సభ్యులుగా కాగోరే మహిళలు రోజుకు ఒక్క రూపాయికానీ, నెలకు 30 రూపాయలు కానీ చెల్లించాలన్నారు. దేశంలోని ఏ రాష్ట్రంలోనూ ఇటువంటి పథకం లేదని, దీన్ని ప్రవేశపెట్టిన ఘనత కూడా ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డికే దక్కిందన్నారు. ఇందిర క్రాంతి పథంలో గుర్తించబడిన స్వయం సహా

తొరవ 14వ పేజీలో

రోడ్లపై మహిళలు నడిచేదెట్లా?



అర్ధరాత్రి మహిళలు వీధుల్లో ఒంటరిగా నడిచినప్పుడే దేశానికి నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్లు భావిస్తానని జాతిపిత మహాత్మాగాంధీ చెప్పిన విషయం అందరికీ తెలిసిందే. అర్ధరాత్రి సంగతి దేవుడెరుగు నెల్లూరు నగరంలో పట్టపగలు మహిళలు మెళ్లో రోల్డ్‌గోల్డ్ గొలుసు వేసుకొని కూడా తిరగలేని రోజులు దాపురించాయి. ఉదయం,

నెల్లూరు నగరంలో గొలుసుదొంగల విజృంభణ

సాయంత్రమైతే ఆరోగ్యం బాగోలేని మహిళలు కనీసం వాకింగ్ చేయను కూడా భయపడి పోవాల్సి వస్తుంది. జనవరి నెలలో 40కి పైగా మహిళల మెడల్లో గొలుసులు లాక్కెళ్లిన సంఘటనలు నగరంలో జరిగాయి. మోటారు సైకిళ్ల మీద వచ్చే 20-25 ఏళ్ల మధ్య యువకులు మహిళల మెడల్లోని గొలుసులను రెప్పపాటు కాలంలో తెంచుకెళ్తున్నారు. జనం రద్దీగాలేని ప్రాంతాలను ఎంచుకొని మహిళల మెడల్లోని గొలుసుల చోరీకి పాల్పడుతున్నారు. మాగుంట లేఔట్, బాలాజీనగర్, మినీ బైపాస్‌రోడ్డు, పొదలకూరు రోడ్డు, పోస్టల్ కాలనీ ప్రాంతాల్లో వందల సంఖ్యలో ఈ తరహా దొంగతనాలు జరిగాయి. కొందరు మాత్రమే పోలీస్ స్టేషన్ వరకు వెళ్లి ఫిర్యాదు చేస్తున్నారు. చాలా మంది పోలీస్‌స్టేషన్‌లలో అడిగే యక్ష ప్రశ్నలకు సమాధానం చెప్పలేక ఫిర్యాదు చేయడమే లేదు. గత వారం మినీ బైపాస్‌రోడ్డులో ఉదయం ఆరు గంటల ప్రాంతంలో వాకింగ్ చేస్తున్న నలుగురు మహిళల మెడల్లోని గొలుసులు దొంగలు లాక్కెళ్లారు. వీరిలో ఒక

తొరవ 14వ పేజీలో



అమ్మో... అరటిపండ్లు!

రంగుకోసం రసాయనాల్లో ముంచుతున్నారు.

అరటిపండ్లు అంటే ఎవరికైనా ఇష్టమే. ఆరోగ్యానికి చక్కని పోషకాలను అందించే అరటిపండ్లు నేడు ప్రాణాంతకం కావడం వినే వారిని ఆశ్చర్యానికి గురి చేస్తున్నది. వ్యాపారుల స్వార్థం ప్రజలపాలిట శాపంగా మారింది అనేందుకు నేడు మార్కెట్‌లో దొరుకుతున్న అరటిపండ్లే ఉదాహరణ. బండ్లపై పసుపు వర్ణంలో చూడగానే తినాలనిపించేలా వున్న అరటిపండ్లే చిక్కులు తెస్తున్నాయి. పచ్చిగా వున్న పండ్లను మాగబెట్టి అమ్మడం చాలా రోజులుగా జరుగుతున్నదే. ఇటీవలకాలంలో మంచి రంగు, పండినట్లు కన్పించేందుకు వ్యాపారులు గోడౌన్లలో రసాయనాలు చల్లి వాటి రంగు మారుస్తున్నారు. అంతే కాకుండా రసాయనాలతో నింపిన నీటి తొట్టెల్లో ఈ అరటిపండ్లను ముంచడం, వల్ల అరటిపండ్లు వసుపు రంగును సంతరించుకొంటున్నాయని, వీటిని తినడం వల్ల తీవ్రమైన జీర్ణకోశ వ్యాధులు వచ్చే అవకాశం వుందని వైద్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పిల్లలపై రసాయనాలలో మాగపెట్టిన అరటిపండ్ల ప్రభావం మరింత ఎక్కువగా వుంటున్నదని, సాధ్యమైనంత వరకు పచ్చని అరటిపండ్లు తినడం మంచిదని అంటున్నారు. రంగు బాగుంది కదా అని దోరగా వుండే అరటిపండ్లు తింటే రోగాలు కొనితెచ్చుకొన్నట్లే అని డాక్టర్లు చెప్తున్నారు.



నెల్లూరు క్లబ్‌లో నానాగలీజు పనులు!

బారాషాహీద్ దర్గాకు ఎదురుగా వుండే నెల్లూరు క్లబ్‌లో నానా గలీజు పనులు జరుగుతున్నాయి. లక్షల్లో పేకాట, మద్యసేవనంతోపాటు వ్యభిచారం కూడా జరుగుతున్నట్లు విశ్వసనీయవర్గాల ద్వారా తెలిసింది. నగరంలోని క్లబ్‌లలో పేకాటను ఎస్పీ శ్రీనివాసరెడ్డి హయాంలో నిషేధించారు. ఆయన పనిచేస్తున్నప్పుడు మెక్లిన్స్, ఆఫీసర్స్ క్లబ్బుల్లో పేకాట ఆడుతుండిన ప్రముఖులందరినీ అరెస్ట్ చేశారు. ఆ తర్వాత ఎస్పీగా వచ్చిన రాజేంద్రనాథ్‌రెడ్డి కూడా ఇదే పద్ధతిని కొనసాగించారు. లక్ష్మీరెడ్డి హయాం నుంచి మళ్లీ నెల్లూరు క్లబ్బులలో పేకాట మొదలయ్యింది. ఎస్పీ మల్లారెడ్డి గారు నగరంలో పెద్దల జోలికి పొరపాటున కూడా వెళ్లరు. ఎమ్మెల్యే వివేకానందరెడ్డి మాట జవదాటరు. దీన్ని ఆసరా చేసుకొని నెల్లూరు క్లబ్‌లో ఎక్సైజ్ శాఖ వుద్యోగులతో, చతుర్ముఖ పారాయణ ప్రియులు రోజూ లక్షల్లో పేకాట ఆడుతున్నారు. క్రమశిక్షణ గల క్లబ్ సభ్యులు వారిస్తే వారిపై దౌర్జన్యానికి పూనుకొంటున్నారు. పేకాట ఆడే కొందరు మద్యపాన సేవనాన్ని కూడా మొదలుపెట్టారు. ఇంకొందరు ఇంకాస్త ముందుకెళ్లి చీకటి పడ్డాక అమ్మాయిలను తీసుకొచ్చి వ్యభిచారం చేయడంతోపాటు అత్యుత్సాహంతో కేకలు పెడుతున్నట్లు క్లబ్ చుట్టుపక్కల ప్రాంతీయులు చెబుతున్నారు. నెల్లూరు క్లబ్‌కు నగరంలో గౌరవనీయ వ్యక్తులే పాలకవర్గంలో కొనసాగుతున్నారు. ఈ విషయాలు ఇన్నాళ్లు వాళ్లకు తెలియకుండా జరిగితే అంతకన్నా ఘోరమైన విషయం ఇంకొకటి లేదు. ఇప్పటికైనా పెద్దలు స్పందించి క్లబ్‌లో జరుగుతున్న గలీజు పనులు ఆపాలి. లేకుంటే ఇనాళ్లు ఊరుకొన్న పోలీసులన్నా విజృంభించాలి.

పాలకవర్గ పెద్దలు ఏమి చేస్తున్నట్లు?



ఏదేశమేగినా ఎంతెత్తు కెదిగినా
జన్మభూమిని, 'జమీన్‌రైతు'ను
మరవక పోవడం
నెల్లూరీయుల సాంప్రదాయం

పాఠకులకు ప్రత్యేక కానుక

ఎనభైఏళ్లుగా **'జమీన్‌రైతు'**ను తమ అభిమాన పత్రికగా
ఆదరిస్తున్న పాఠకులకు ఈ కొత్త సంవత్సరంలో ప్రత్యేక కానుకగా
"సెల్లో" హాట్ పాట్ అందిస్తున్నాము.
1-12-2008 నుండి 31-3-2009 మధ్య కాలంలో
చందా చెల్లించిన వారందరికీ ఈ కానుక అందుతుంది!

సంవత్సర చందా రూ.200/- **జీవిత చందా రూ.1000/-**

చందా చెల్లించిన వెంటనే రశీదుతో పాటు కానుక అదిగి తీసుకోండి. ఇతర ప్రాంతాల నుంచి ఎం.ఓ. లేదా డి.డి. (చెక్కులు స్వీకరించబడవు) ద్వారా చందా పంపేవారు స్కీమ్ కాలపరిమితి ముగిసేలోగా మా కార్యాలయానికి వచ్చి కానుక స్వీకరించాలి. కానుకను పోస్టులో పంపడం సాధ్యం కాదు.

జమీన్‌రైతు

వెంకటరమణ హోటల్ మిద్దెపైన, పొగతోట, నెల్లూరు - 524 001. ఫోన్: 0861-2327354

సాహసోపేత వార్తా చిత్రిక - జమీన్‌రైతు వారపత్రిక

వారఫలాలు

తేది 14-2-2009 నుంచి 20-2-2009 వరకు కుంభంలో రవి; కుజ, బుధ, గురు, రాహువులు మకరంలో; మీనంలో శుక్రుడు; సింహంలో శని; కర్కాటకంలో కేతువు; కన్య, తుల, వృశ్చిక, ధనస్సుల్లో చంద్రుడు సంచరిస్తారు.

పంచాంగం

20వ తేది శ్రీరామకృష్ణపరమహంస జయంతి.

14వ తేదీ ధనుర్లగ్నంలో రా.2.30. గం.ల నుండి 4.30.గం.ల వరకు

19వ తేది కన్యాలగ్నంలో రా.7.45. గం.ల నుండి 9.45.గం.ల వరకు

శుభముహూర్తాలున్నాయి.

ఫిబ్రవరి తిధులు
మాఘ బహుళ

14	శని	పంచమి	మ.12.19గం.ల.వ
15	ఆది	షష్ఠి	మ.12.52గం.ల.వ
16	సోమ	సప్తమి	మ.2.10 గం.ల.వ
17	మంగళ	అష్టమి	సా.4.07గం.ల.వ
18	బుధ	నవమి	రా.6.32 గం.ల.వ
19	గురు	దశమి	రా.9.11 గం.ల.వ
20	శుక్ర	ఏకాదశి	రా.11.50 గం.ల.వ

పి.ఎం.గోపాలాచారి,
16/1020, పొగతోట, నెల్లూరు - 1.
E-mail:maripmgg@yahoo.com



మేషం
(అశ్వని, భరణి, కృత్తిక 1 పాదం)

విందు వినోదాల్లో పాల్గొంటారు. కుటుంబంలో సభ్యుల మధ్య ఉత్సాహం పెల్లుబుకుతుంది. సంతానమూలక సుఖం అధికమవుతుంది. దగ్గర వుంటూనే ఇబ్బంది పెడ్తూ వచ్చిన వారి పీడ విరగడ అవుతుంది. దైవపూజ కార్యక్రమాల్లో పాల్గొంటారు. రియల్‌ఎస్టేట్ పనులు సాధ్యమవుతాయి. కళత్ర సంబంధం చక్కగా వుంటుంది. విదేశీ వ్యాపారాలు లాభిస్తాయి. రాజకీయులకు మంచికాలం. గృహిణులు, విద్యార్థులు రాణిస్తారు.



వృషభం
(కృత్తిక 2,3,4 పా., రోహిణి, మృగశీర్ష 1,2 పా.)

ఏవేవో చేయాలని పథకాలు వేస్తారు. కానీ నిరాశ ఎదురౌతుంది. మట్టుపక్షుల వారితో జాగ్రత్తగా వ్యవహరించాలి. అధికారులతో ఒత్తిడి ఎక్కువ. సంతానమూలకంగా సుఖసంతోషాలుంటాయి. స్నేహితుల వల్ల మానసికంగా ఇబ్బందులుండవచ్చు. సంఘంలో గౌరవ మర్యాదలు కొంత కొరవడతాయి. వ్యాపారులకు కొంత మనశ్శాంతి కొరవడుతుంది. క్రింది వారిని గమనిస్తూ వుండాలి. తల్లి అనారోగ్యం ఆందోళన కల్గించవచ్చు.



మిథునం
(మృగశిర 3,4 పా., ఆర్ద్ర, పునర్వసు 1,2,3 పా.)

చెవి, గొంతు, ఊపిరితిత్తులు, కిడ్నీలకు సంబంధించిన బాధలుంటాయి. ఆరోగ్య విషయంలో అతి జాగ్రత్త అవసరం. ఋతు సంబంధిత బాధలుంటాయి. కుటుంబంలో ఆందోళనకరం. ఆర్థిక విషయాల్లో కొంతమేలు. అప్పులు ముదతాయి. స్నేహితులు, సోదరులు చేయందిస్తారు. వ్యాపారులు భాగస్వాములు, పనివాళ్ల వల్ల మోసపోయే అవకాశాలున్నాయి. దీనివల్ల ప్రతి విషయంలోను ఆలోచించి అడుగులు వేయాలి.



కర్కాటకం
(పునర్వసు 4 పాదం, పుష్యమి, ఆశ్లేషలు)

వివాదాలు, భాగస్వామ్య వ్యవహారాలు నేర్పుగా, నిదానంగా నిర్వహించాలి. ఖర్చులు ఎక్కువగా వున్నా ఏదోరకంగా చేతికి డబ్బులు అందుతాయి. అకాల భోజనం, అనవసర ఆలోచనలు మిమ్మల్ని అనారోగ్యానికి గురిచేసినా గురు, శుక్రవారాల్లో రాజకీయ సమావేశాల్లో ముఖ్య పాత్ర నిర్వహిస్తారు. క్రీడల్లో రాణిస్తారు. మీ శ్రమ ఆధారంగానే ఫలితాలుంటాయనవచ్చు.



సింహం
(మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం)

మానసిక ఆందోళన నుండి విముక్తి లభిస్తుంది. మీ బుజు ప్రవర్తన మంచి ఫలితాల్నిస్తాయి. జీవితభాగస్వామితో, బంధువులతో గొడవలు తొలగుతాయి. సంతానమూలకంగా ఆనందం. ఆభరణాలు కొంటారు. ధనాదాయం కలదు. ఎగుమతి దిగుమతి వ్యాపారాలు బాగుంటాయి. భాగస్వాములతో గొడవలు తొలగుతాయి. లావాదేవీల్లో ఇచ్చిపుచ్చుకునే సంబంధాలు బాగుంటాయి. వృత్తిలో పనిభారం తగ్గుతుంది. రాజకీయులకు మంచిరోజులు.



కన్య
(ఉత్తర 2,3,4 పా., హస్త, చిత్త 1,2 పా.)

కళత్ర సంబంధాలు కొద్దిగా దెబ్బతింటాయి. అనారోగ్య పరిస్థితులు అధికం. వాతప్రకోపం, బి.పి వంటివి బాధిస్తాయి. దీర్ఘకాలిక రోగులకు శస్త్రచికిత్స అవకాశాలు. ఎదురుచూసిన తావుల నుంచి అప్పులు ముడతాయి. బంధుమిత్రులతో కొంతమేలు. ధనాదాయం తృప్తికరం. వ్యాపారులు భాగస్వాముల నుండి మోసపోయే అవకాశాలు. పోటీలు అధికం. రాజకీయులకు మిశ్రమ ఫలితాలు. ఉద్యోగులకు రావలసినవి అందుతాయి.



తుల
(చిత్త 3,4పా., స్వాతి, విశాఖ1,2,3 పా.)

సోదరులతో సదభిప్రాయం పెంచుకోవాలి. భార్యాభర్తల సంబంధం కొంత నిరాశజనకంగా వుంటుంది. ఇరుగుపొరుగుతోవారాలలో తీడాలు రావచ్చు. పిల్లలు కుటుంబ పరిస్థితుల్ని అర్థం చేసుకొని నడుచుకోవాలి. ఒత్తిడి, వినుగు తగ్గుముఖం పడుతుంది. రాజకీయులు నిదానంగా ఆలోచించి నడుచుకోకుంటే ఇబ్బందులు పడాల్సి వస్తుంది. తొందరపాటు నిర్ణయాలు వ్యాపారులను నష్టానికి గురి చేస్తాయి.



వృశ్చికం
(విశాఖ 4పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

సంతానం అనుకూలంగా వుంటుంది. నూతన మిత్రులు కలసివస్తారు. కుటుంబసభ్యులతో కాలక్షేపం బాగా చేస్తారు. సోదరులు సాయమందిస్తారు. రాదనుకున్న డబ్బు చేతికందుతుంది. కోపావేశాలకు లోనవుతారు. ప్రభుత్వ కార్యకలాపాలు ఉత్సాహంగా నెరవేర్చుతారు. స్థిరాస్తుల విషయంలో జాగ్రత్త అవసరం. భాగస్వామ్యం బాగా వుంటుంది. నూతన ఒప్పందాల ప్రయాణాలు లాభసాటిగా వుంటాయి.



ధనుస్సు
(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1పాదం)

కళత్ర సంబంధం చక్కగా వుంటుంది. నూతన గృహోపకరణాలు కొంటారు. రోగవిముక్తి ఏర్పడుతుంది. గొప్పవారి సాయం అందుతుంది. మాతృసుఖం చక్కగా వుంటుంది. సాంఘిక కార్యకలాపాల్లో పాలు పంచుకొంటారు. మంది తెలివితేటలు ప్రదర్శిస్తారు. సోదరుల తోడ్పాటు చక్కగా వుంటుంది. రాజకీయులు జాగ్రత్తగా నడుచుకోవాలి. వ్యాపారంలో మీకు సాటిరారు. గురు, శుక్రవారాల్లో పాదుపు పథకాలపై దృష్టిసారిస్తారు.



మకరం
(ఉత్తరాషాఢ 2,3,4 పా., శ్రవణం, ధనిష్ఠ 1,2 పా.)

వాతప్రకోపం, బి.పి వంటివి బాధిస్తాయి. అనారోగ్య పరిస్థితులు అధికం. దీర్ఘకాలిక రోగులకు శస్త్రచికిత్స అవకాశాలు. కళత్రసంబంధాలు కొద్దిగా దెబ్బతింటాయి. బంధుమిత్రులతో కొంతమేలు. ఎదురుచూసిన తావుల నుండి అప్పులు లభిస్తాయి. ధనాదాయం తృప్తికరం. పోటీలు అధికం. రాజకీయులకు మిశ్రమ ఫలితాలు. ఉద్యోగులకు రావలసినవి అందుతాయి. వ్యాపారులు, భాగస్వాముల నుండి మోసపోయే అవకాశాలు.



కుంభం
(ధనిష్ఠ 3,4 పా., శతభిష, పూర్వాభాద్ర 1,2,3 పా.)

సంతానం ఆరోగ్యం ఇబ్బంది పెడుతుంది. కుటుంబసభ్యుల నడుమ అవగాహన కొరవడవచ్చు. సంతానమూలంగా నష్టాలు. నిప్పు, విద్యుత్తు ద్వారా ఇబ్బందులు ఏర్పడవచ్చు. ఆంత్రము, కంటి జబ్బులు బాధిస్తాయి. దైవచింతన అవసరం. ఆర్థిక విషయాల్లో మిశ్రమ ఫలితాలు. స్పెక్యులేషన్ జోలికి పోవద్దు. స్థిరాస్తులు అమ్మే అవకాశాలు. కొత్త వస్తువులు కొంటారు. వృత్తిపరులు, కళాకారులు, రాజకీయులు జాగ్రత్తగా వుండాలి.



మీనం
(పూర్వాభాద్ర 4 పాదం, ఉత్తరాభాద్ర, రేవతి)

వ్యాపార విస్తరణకు తగిన పథకాలు ఏర్పరుస్తారు. కుటుంబసభ్యుల తోడ్పాటు బాగా వుంటుంది. ఆటంకాలు తొలగి అన్ని పనులు చక్కగా జరుగుతాయి. ఎదురుచూసిన డబ్బు చేతికందుతుంది. బంధుమిత్రులతో హాయిగా కాలక్షేపం చేస్తారు. సంతానమూలంగా కొంత మనశ్శాంతి తగ్గవచ్చు. ప్రభుత్వానికి సంబంధించిన పనులు చక్కగా సాగుతాయి. ఉద్యోగులు పైవారికి సలహాలిస్తారు. బయట ప్రయాణాలు లాభకరంగా ముగుస్తాయి.

వాస్తు నిర్లక్ష్యం, పిల్లల భవిష్యత్తు అంధకారం!

పిట్ల అనురాధ నెల్లూరు

* గృహ నిర్మాణం తర్వాత అమ్మాయి చదువులో వెనుకబడింది. బాబు గొడవలు తెస్తున్నాడు. చిన్న మ్మాయి అనారోగ్యవంతురాలయింది.

గృహం అందరి కోసం. అందరి క్షేమం కోసం వాస్తు పాటించి తీరాలి. ఉత్తరం లెట్రిన్‌ట్యాంకు, దక్షిణం స్థలవేధ, తూర్పు స్థలకోణం మీ పరిస్థితులకు కారణం. తను కడుతున్నా, అందరికోసం యిల్లు అనే భావన యజమాని దృష్టిలో పెట్టుకోకపోతే ఇలాంటి ఇబ్బందులే కలుగుతాయి.

వెలుగోడు జానకి ఆత్మకూరు

* ఇల్లు కట్టిన తర్వాత పశ్చాత్తాపడుతున్నారు. ప్లాను, వ్యూఫోటో, జాతకాలు పంపిస్తున్నాను.

వాస్తును నిర్లక్ష్యం చేసి యిప్పుడు సరిచేయడం వేంతో కూడుకున్న పని, అన్నీ పరిశీలించాను. పశ్చిమం, దక్షిణం ప్రహరీని సరిచేసుకొని, నైరుతి పంటగదిని వాయువ్యానికి మార్చండి. పరిస్థితులు చక్కబడతాయి.

పైడి శిరీష చెన్నై

* పిల్లల 'రీడింగ్' రూం ఎలా వుండాలి. మంది సూచనలు ఇవ్వండి?

రెండు కిటికీలు వుండి గాలి ధారాళంగా వచ్చేట్లు, పిల్లలు తూర్పు, ఉత్తరాలు చూస్తూ చదివేట్లు, నైరుతి మూల స్టూలపై 'తులసి మొక్కను, సరస్వతీ యంత్రాన్ని అమర్చండి.

గార్లపాటి శ్రీలత సికింద్రాబాద్

* మామగారు, శ్రీవారు ప్రమాదంలో చనిపోయారు. బ్రతుకు భయంగా వుంది.

పశ్చిమ గృహం దోషాలమయమై, నాగదోషం లేదా 'ఆత్మచూపు' వున్నప్పుడు ఇలాంటివి జరుగుతాయి. శక్తియంత్ర ప్రతిష్ట, నీలం(శ్రేష్ఠ) ధారణ, శివపూజ మరో మరణం జరగకుండా పరిరక్షిస్తాయి.

వాస్తు సందేహాలు-సమాధానాలు
ఆచార్య సుబ్రహ్మణ్య మహర్షి
ఫోన్ : 2322345
సెల్: 94901 25878
4వ వీధి, గాయత్రినగర్
ఎ.కె.నగర్ పోస్టు, నెల్లూరు - 4.

ఎర్నేని సీతాలత నూళ్లూరుపేట

* ఇల్లు నిర్మించాక అనారోగ్యాలు, ఆర్థిక ఇబ్బందులూ ఎక్కువయ్యాయి.

'దిక్కుల మాతలు వుండకూడదు. ప్రహరీలో మనిషి చుట్టూ తిరగగల గాలి. డ్రైనేజి పిట్లు మూలల్లో వుండకూడదు. ఇల్లు కట్టేటప్పుడే వాస్తు సులభం, నిర్మించాక మీకూ, మాకూ తల నొప్పి

ముకురాల నిరంజన్‌రెడ్డి కడప

* నాకు వాస్తుపై నమ్మకం లేదు. ఇల్లు నిర్మించబోతున్నాను. ఇంట్లో వాళ్ల వల్ల గొడవలొస్తున్నాయి.

ఎవరి నమ్మకాలు వాళ్లవి. మన నమ్మకాలు ఇతరులపై రుద్దడం సంస్కారయుతం కాదు. అందరితో మాట్లాడి అందరి అభిప్రాయం ప్రకారం వాస్తు విషయంలో ఓ నిర్ణయం తీసుకోండి. అనుమానం పెనుభూతం అని మీకు తెలియదా?

వి.కె.టి.నాయుడు అనంతపురం

* ఇంట్లో 'గాలి' వుందని అభిప్రాయం. వాస్తుదోషాలు వివరంగా రాస్తున్నాను.

మీరు పేర్కొన్నవన్నీ వాస్తుదోషాలే. నా ఉత్తరం చదివి అలా పరిష్కరించుకోండి. మీరు రాసినవి 'గాలి' లక్షణాలు కాదు. ఇంట్లో తలుపులు, కిటికీలు దోషయుక్తంగా పెట్టడం వల్ల అలాంటి శబ్దాలు వస్తున్నాయన్నది నా అభిప్రాయం.

ఎ.ప్రశాంతమ్మ నెల్లూరు

* అమ్మాయి వింతగా ప్రవర్తిస్తుంది. ఈ కడుపుకోతను ఎలా భరించాలి?

దక్షిణం సెప్టిక్‌ట్యాంక్ ఉత్తరానికి, ఉత్తర వాయువ్య ద్వారాన్ని ఈశాన్యానికి మార్చి, శక్తియంత్రం ప్రతిష్ఠించండి. పరిస్థితులు మారకపోతే మంచి సైకియాట్రిస్టుకు చూపించండి.

పి.వి.మిత్ర చెన్నై

* ఇల్లు పూర్తి కావడం గగనంగా వుంది. ఏం చెయ్యాలో పాలు పోవడం లేదు.

నిర్మాణంలో 'శల్యం' బయటపడినప్పుడే స్థలం 'త్రయల్ పిట్స్' ఆరు త్రవ్వి ఆ పై నిర్మాణం కొనసాగించాల్సింది. వంటగదిని స్టోర్‌రూంగా చేసుకొని, వాయువ్యంలో 'కిచెన్ రూం' నిర్మించండి. 'శక్తి' యంత్ర ప్రతిష్ఠ చేయండి.

కవిత

"ముక్కారు"

అక్కడ -
చీకటి చిక్కబడే కొద్దీ
"ఫెర్మోన్" పరిమళాలు గుభాళిస్తాయి
అక్కడ -
నడుస్తున్న మల్లెతోట
తుమ్మెదల కోసం తిమ్మెర్లు పోతూ వుంటుంది
అక్కడ -
సంధ్యావేకువల మధ్య
గండు తుమ్మెదల దాడికి
మల్లెతోట వాడి వడలి పోతుంది
అక్కడ -
'కాకి' విజిల్‌తో
ఓ'కప్పు'డు టీ నీళ్లు
ఓ'బన్ను'డు ఎరువేసుకొని
మల్లెతోట మాయమై పోతుంది
అక్కడ -
నిరంతరం - తుమ్మెదలు
హెచ్చైవీ విత్తులు చల్లుతూనే వుంటాయి
ఎయిడ్స్ వంట పండుతూనే వుంటుంది

- డాక్టర్ ఈదూరు సుధాకర్, నెల్లూరు.

22వ డివిజన్‌పై సవతి తల్లి ప్రేమ!

మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని 22వ డివిజన్ అధికారపార్టీకి చెందిన నాయకుల నిర్లక్ష్యం కారణంగా అభివృద్ధి పనులకు దూరంగా వుంటుంది. వీధిలైట్లు వెలగక రాత్రి సమయంలో ప్రజలు ఇబ్బంది పడుతున్న విషయం గురించి కార్పొరేషన్ అధికారులకు విన్నవించినా ఎటువంటి స్పందన కనిపించడం లేదు. అధికార పక్షానికి చెందిన కొందరు నేతలు అవలంభిస్తున్న వైఖరి కారణంగా స్థానిక కార్పొరేటర్ సైతం అసహనం వ్యక్తం చేస్తున్నారు. అధికార పార్టీకి చెందిన కార్పొరేటర్ల డివిజన్‌లకు మాత్రం అధికశాతం నిధులు కేటాయిస్తున్నారన్న ఆరోపణలున్నాయి.



వీధుల్లో పేరుకపోయిన చెత్తచెదారం.



మంచినీటి కొళాయి వద్ద నిలచిన మురుగునీరు.

సిమెంటు రోడ్లు వేయాలి!

22వ డివిజన్ పరిధిలో కొన్ని రోడ్లు చాలా అధ్వాన్నంగా వున్నాయి. ఈ రోడ్లపై వర్షాకాలంలో నడవాలంటేనే చాలా ఇబ్బందులు పడాల్సి వస్తుంది. సిమెంటు రోడ్లు నిర్మాణం



గురించి అనేకమార్లు స్థానిక కార్పొరేటర్‌కు విన్నవించాం. ఇప్పటికైనా మునిసిపల్ కార్పొరేషన్ అధికారులు స్పందించి మా డివిజన్‌లో అభివృద్ధి గురించి పట్టించుకోవాలి.

మహమ్మద్‌బాష, స్థానికుడు.

22వ డివిజన్ నుంచి తెలుగు దేశం పార్టీకి చెందిన కిలారి తిరుపతి నాయుడు కార్పొరేటర్‌గా గెలుపొందారు. ఇదే డివిజన్‌కు డిఎఫ్ఐడి నిధులు 50 లక్షల రూపాయలు కేటాయించినట్లు ప్రకటించి తర్వాత కేవలం 25 లక్షల రూపాయలు మాత్రమే విడుదల చేశారు. మిగిలిన 25 లక్షల రూపాయల నిధులను స్థానిక ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి తనకు సన్నిహితంగా మెలిగే మరో కార్పొరేటర్ డివిజన్‌కు కేటాయింపచేసినట్లు స్థానిక కార్పొరేటర్ తిరుపతి నాయుడు వాపోయారు. ఇటీవల ఒక్కో డివిజన్‌కు 15లక్షల రూపాయలు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు.

ప్రకటించిన నిధులతో 8లక్షల రూపాయలు మాత్రమే అభివృద్ధి పనులకు కేటాయించగా సర్వేపల్లి ఎమ్మెల్యే ఆదాల ప్రభాకర్‌రెడ్డి నియోజక వర్గం పరిధిలోని కొన్ని కాలనీలలో పనులు చేసేందుకు మళ్లించుకోవడం జరిగింది. ఈ సంఘటనలతో 22వ డివిజన్ కార్పొరేటర్ ఏం చేయలేక, ఎవరికి చెప్పుకోలేక స్థానిక ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేక సందిగ్ధంలో పడిపోయాడు. ఈ డివిజన్‌లో గత తెలుగు దేశం ప్రభుత్వం హయాంలో నిర్మించిన సిమెంటురోడ్లు తప్ప, కార్పొరేషన్‌గా రూపాంతరం చెంది ఎన్నికలు జరిగిన తర్వాత రోడ్ల నిర్మాణం జరగలేదు.

డివిజన్‌లో కొంతమేర డ్రైనేజి సమస్యలు వున్నాయి. భక్తవత్సలనగర్‌లో కూడా కొన్ని చాలా అధ్వాన్నంగా కనిపిస్తున్నాయి. మునిసిపాల్టీ నుంచి కార్పొరేషన్ స్థాయికి ఎదిగినప్పటికీ గతంలో జరిగినన్ని అభివృద్ధి పనులు కూడ ప్రస్తుతం జరగడం లేదని స్థానికులు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ క్రమంలో డివిజన్ సమస్యలపై స్థానిక ప్రజలు వెల్లడించిన అభిప్రాయాలను దిగువనిస్తున్నాం.

వీధిలైట్లు ఏర్పాటుచేయాలి!

22వ డివిజన్ పరిధిలోని వలు వీధులలో రాత్రి సమయంలో సక్రమంగా వీధిలైట్లు వెలగకపోవడం వలన గాండాంధకారం నెలకొని వుంది. దీనిమూలంగా చిల్లర దొంగతనాలు జరుగుతున్నాయి. మా డివిజన్‌లో వీధిలైట్లు ఏర్పాటు చేయడంతో పాటు సిమెంటు రోడ్ల నిర్మాణం, డ్రైనేజి కాల్వల నిర్మాణం చేపట్టాలి.



జయలక్ష్మి, స్థానికురాలు.

చెరువుల అభివృద్ధి పనుల్లో చేతివాటం!

"జిల్లాలోని వివిధ చెరువుల అభివృద్ధి పనుల నిమిత్తం ప్రభుత్వం 30కోట్ల రూపాయలు విడుదల చేసింది. కాని ఈ నిధులు వెచ్చించి చేస్తున్న పనులు నాసిరకంగా వుంటున్నాయి."

జిల్లాలోని చెరువులు అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం నీటిపారుదల అభివృద్ధి సంస్థను ఏర్పాటు చేసింది. అయితే ఈ సంస్థలో పనిచేస్తున్న అధికారులు, సిబ్బంది అవినీతి వూబిలో కూరుకపోయారు. ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలకు తిలోదకాలిచ్చి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. చెరువులు మరింత అభివృద్ధి చేసి రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా సాగునీరు అందివ్వాలన్న ప్రభుత్వ సంకల్పం నెరవేరకుండా పోతున్నది. చెరువుల అభివృద్ధి పనులను కాంట్రాక్టర్లకు అప్పగించిన అధికారులు నాణ్యతాప్రమాణాల గురించి అసలు పట్టించుకోవడం మానేశారు.

కాంట్రాక్టర్ల నుంచి పేలాదిరూపాయలు కమీషన్లు తీసుకొంటున్న అధికారులు అనతికాలంలోనే లక్షాధికారులవుతున్నారు. నీటిపారుదల అభివృద్ధి సంస్థ ద్వారా కాల్వలు, చెరువులు అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేయడం, టెండర్లకు పిలవడం, కాంట్రాక్టర్లకు పనులు అప్పగించడం ఈ సంస్థ ప్రధాన లక్ష్యం. కాంట్రాక్టర్లతో ముందుగానే ఒప్పందాలు కుదుర్చుకొని కాల్వలు, చెరువులకు సంబంధించిన పనులు అధిక అంచనాలతో ప్రతిపాదనలు తయారు చేస్తుంటారు ఇంజినీర్లు. వ్యయానికి మించి తయారు చేసిన ప్రతిపాదనలలో కొంత భాగం కమీషన్ల రూపంలో స్వీకరిస్తుంటారు.

నీటిపారుదల సంస్థ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులకు కాంట్రాక్టర్లు పర్సంటేజీలు ఇవ్వాల్సి రావడం వలన కాల్వలు, చెరువుల మరమ్మత్తులు, అభివృద్ధి పనులు నాసికరంగా చేస్తున్నారు. నాసికరంగా పనులు చేయడం వలన అనతికాలంలోనే దుస్థితికి చేరుకొని చెరువులు, కాల్వలకు గండ్లు పడుతున్నాయి. చెరువులు, కాల్వలకు గండ్లు పడుతున్న విషయం గ్రామ సర్పంచ్ దగ్గర నుంచి స్థానిక శాసనసభ్యుల వరకు అందరికి తెలిసినా ఎవరు పట్టించుకొన్న సందర్భాలు కనిపించడం లేదు. రాష్ట్రప్రభుత్వం నీటిపారుదల శాఖకు అధిక ప్రాధాన్యతనివ్వడమేగాక, నిధులు కూడా భారీస్థాయిలోనే కేటాయిస్తున్నా అధికారులు, కాంట్రాక్టర్లు, ప్రజాప్రతినిధుల కారణంగా ఆశించిన ఫలితాలు దక్కకుండా పోతున్నాయి.



దీంతో రైతులకు సాగునీటి కొరత ఏర్పడి పంటలకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ముంచుకొస్తుంది. 2007, 2008 సంవత్సరాలలో కురిసిన భారీ వర్షాల కారణంగా జిల్లాలోని అనేక చెరువులు పూర్తిగానూ, పాక్షికంగానూ దెబ్బతిన్నాయి. దెబ్బతిన్న చెరువులతోపాటు ఇతర చెరువులను కూడా ఆధునీకరించాలని రాష్ట్రప్రభుత్వం సంకల్పించింది. జిల్లా నీటిపారుదల విభాగాలను పర్యవేక్షించాల్సిన ఎస్ఇ చాలా నిర్లక్ష్యంగా వుండడం వలన క్రింది స్థాయి అధికారులందరూ ఇష్టానుసారంగా పరిపాలన సాగిస్తున్నారు. వరదల కారణంగా నష్టం ఏర్పడిన 1218 పనులకు 9.32 కోట్ల రూపాయల నిధులు కేటాయించే విధంగా ఆమోదం లభించింది. ఇందులో 8కోట్ల రూపాయలు జిల్లా కలెక్టర్ ద్వారా విడుదల చేశారు.

శాశ్వతపనుల నిమిత్తం 26 మండలాల్లో 46 పనులకు జిఓ నెం 42 ద్వారా 2కోట్ల రూపాయలు. జిఓ నెం 97 ప్రకారం 31 మండలాలో 47 పనులు చేపట్టేందుకు 3కోట్ల 67లక్షలు. జిఓ నెం 122 ప్రకారం 180 పనులకు 13 కోట్ల రూపాయలు, కేటాయించింది రాష్ట్రప్రభుత్వం. ఇవే కాకుండా అదనంగా అత్యవసర వరదనష్టాల పనులు చేపట్టేందుకు మరో 4.50 కోట్ల రూపాయల విడుదలకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు వెళ్లాయి. ఈ నిధులు మంజూరైతే 17 మండలాలలో 82 పనులు

కూరవ 14వ పేజీలో

పాపం... అమ్మృత!



తిథి ఫేం హీరోయిన్ అమృతా అరావుకు ఆమె స్నేహ స్వభావమే ముప్పుతిప్పలు తెచ్చిపెడుతుంది. అతిథి చిత్ర షూటింగ్ సమయంలో ఆమె హీరో మహేష్ బాబుతో చనువుగా వుంటి తరచూ ఫోన్లు చేసి ఆయన భార్య నమ్రతతో చీవాట్లు తినింది. వివాహ షూటింగ్ సమయంలో షాహిద్‌ను తన బుట్టలో వేసుకుందన్న నెపంతో షాహిద్ ప్రియురాలు కరీనా అతనికి దూరమయ్యింది. తాజాగా హర్మీన్ బవేజాతో ఓ హిందీ చిత్రంలో నటించింది. బవేజా షూటింగ్ సమయంలో ఆమె చుట్టూ తిరగడం, ఇద్దరూ కలసి పబ్‌లకు వెళ్లడంతో అతని ప్రియురాలు ప్రియాంక చోప్రాకు కోపం వచ్చింది. స్నేహానికి ఎందుకు పెడార్థం తీస్తున్నారో అర్థం కాలేదంటుంది అమృత.

సిగ్గుపడ్డ ప్రియమణి



పెళ్లైనకొత్తలో చిత్రం హీరోయిన్ ప్రియమణికి తమిళ చిత్రంలో నటనకుగాను జాతీయ స్థాయిలో ఉత్తమనటి అవార్డు రావడంతో ప్రియమణికి డిమాండ్ బాగా పెరిగింది. కెరీర్ ప్రారంభంలో మంచి నటనకు ఆస్కారం వున్న పాత్రల్ని పోషించింది. తాజాగా ఎక్స్‌పోజింగ్‌లో సాటి లేరు నాకెవ్వరూ అనే స్థాయికి చేరిపోయింది. ద్రోణలో తన గ్లామర్‌తో కుర్రకారును కవ్వించిన ఈ భామ బాలకృష్ణతో నటిస్తోన్న చిత్రంలో విపరీతంగా ఎక్స్‌పోజింగ్ చేసింది. తడచి ముద్దయిన తన అందాలను చూసుకొని ఆమే సిగ్గుపడిందో ఏమో తర్వాత ఎడిటర్‌కు చెప్పి కొన్ని సన్నివేశాలకు కత్తెర వేయమని సలహా ఇచ్చిందట.

సన్నబడను అసిన్ తిప్పలు!



మళయాళ కుట్టి అసిన్ సన్నబడను చాలా తిప్పలు పడుతుంది. ఆమె తన శరీరాన్ని జీరోసైజ్ కావాలనుకొంటుంది. దక్షిణాది చిత్రాలలో కంటే హిందీ గజినిలో చాలా బాగుగా దర్శన మిచ్చిన అసిన్ తన తదుపరి చిత్రం 'లండన్ డ్రీమ్స్'లో ఇంకా సన్నగా తీరుపడాలని నిశ్చయించుకొంది. దర్శకుడి సలహా మేరకు ఆమె ముంబాయిలో ట్రైనర్‌ను ఏర్పరచుకొని రోజుకు పది గంటలు సన్నబడడానికే వెచ్చిస్తుంది. ఇప్పుడున్న బాలీవుడ్ అందాల భామలకు ధీటుగా ఆమె తయారవ్వాలంటే ఆ మాత్రం కృషిచేయక తప్పదు. ఈ మధ్య చాలా మంది హీరోయిన్లు తాము సన్నగా వుండేందుకు జీరోసైజ్ బాడీనికొని తెచ్చుకొంటున్నారు. ఎంతటి సమస్యలనైనా లెక్కచేయకుండా శరీరాకృతి కోసం తపన పడుతున్నారు పాపం.

హిందీ అరుంధతిలో ఐశ్వర్య



తెల్లూరీయుడు శాంప్రసాద్‌రెడ్డి నిర్మించిన అరుంధతి చిత్రం గ్రాఫిక్స్‌పరంగా, కథాపరంగా బాగా పేరు తెచ్చుకోవడంతో ఇతర భాషలకు చెందిన నిర్మాతలు ఈ చిత్రానికి సంబంధించిన హక్కుల్ని కొనుగోలు చేసుకొనేందుకు ఉవ్విళ్లూరుతున్నారు. గతంలో చంద్రముఖి చిత్రానికి వచ్చినంతగా ఈ సినిమాకు కూడా ఆదరణ లభిస్తుంది. చంద్రముఖి పది భారతీయ భాషల్లోకి పైగా అనువదించబడింది. అదే తరహాలో అరుంధతి కూడా అనేక భాషల్లో రూపొందించబోతున్నారు. హిందీ రీమేక్‌లో అరుంధతి పాత్రను ప్రపంచ సుందరి ఐశ్వర్యరాయ్ పోషించబోతుంది.

నయనకు గుడి కట్టించిందెవరు?



ముంబాయిలో అమితాబ్‌కు ఆయన అభిమానులు గుడికట్టారు. తమిళనాడులో కుష్బూ ఆలయం సంచలనం రేపింది. ఈ మధ్య మళయాళ ముద్దుగుమ్మ నయనతారకు తమిళనాడులో ఆమె అభిమానులు కోవిల్(గుడి) కట్టించారు. నయనతార విగ్రహాన్ని ఆలయంలో ప్రతిష్టింపచేసి నిరంతరం దానికి పూజలు చేస్తున్నారు. నయనతార కెరీర్ వెనుకబడి వున్న కారణంగా ఎలాగైనా తన మనుగడను చాటి చెప్పి సంచలనాన్ని సృష్టించేందుకు నయనతారే ఈ గుడిని కట్టించిందని విమర్శకులు అభిప్రాయపడుతున్నారు. మరి దీనికి నయన ఏమంటుందో?

కొంచెం ఇష్టం... మూడడం కొంచెం కష్టం!



శ్రీనరసింహ ప్రొడక్షన్ పతాకంపై నల్లమలుపు శ్రీనివాస్(బుజ్జి) తీసిన కొంచెం ఇష్టం... కొంచెం కష్టం చిత్రాన్ని చూడడం కొంచెం కష్టమని చెప్పకతప్పదు. ఇది ప్రేమ కథా చిత్రం. కానీ ఈ చిత్రంలో మనసును మైమరపింపచేసే ప్రేమ సన్నివేశాలు లేవు. ఎన్నో చిత్రాల్లోని చచ్చుపుచ్చు కథను కొత్తగా చెప్పే ప్రయత్నంలో సన్నివేశాల సాగతీతకు ప్రేక్షకులు అల్లాడిపోతారు. దర్శకుడు కిషోర్‌కుమార్ కొత్తవాడన్న విషయం ఆయన తీసిన ప్రతి ఫ్రేమ్‌లోనూ తెలుస్తూనే వుంటుంది. మళ్లీ ఈ దర్శకుని కథకు హరీష్ శంకర్ రచన, దీపక్‌రాజ్ స్క్రీన్‌ప్లేతో సహకరించినా ప్రయోజనం లేకుండా పోయింది. అయితే ఈ చిత్రంలో చెప్పుకోవాల్సింది సంగీత దర్శకుడు శంకర్ - ఎ.హసాన్-లాయ్ సమకూర్చిన బాణీలు. కొత్తగా వున్న ఈ బాణీల్లో హుమైనా, ఎగిరే, ఆనందమా చరణాలతో సాగే పాటలు బాగున్నాయి. బొమ్మరిల్లు ఫేం అబ్బూరి రవి వ్రాసిన మాటల్లో పరిస్థితులు మన చేతుల్లో వుండవు... ప్రేమ మన చేతుల్లో వుంటుంది. ప్రేమంటే బాధ్యత. ప్రేమ లేకపోతే అంతా వేస్ట్. ఆడపిల్ల తండ్రిగా వుండడం కష్టం ఆలోచింపజేస్తాయి. ఈ చిత్రంలో హీరో షాపింగ్‌మాల్‌లోని డ్రస్సింగ్ రూముల్లో అమ్మాయిలతో రొమాన్స్ చేస్తుంటాడు. ఈ చర్యలను ద్వేషించే హీరోయిన్ అతని బర్త్‌డేకు అరకొర డ్రస్సులతో తన మిత్రురాళ్లతో డ్యాన్స్ చేయించడం అసహ్యంగా వుంది. నగరాల్లో అమ్మాయిలు ప్రియుళ్లను డ్రస్సులు మార్చినంత ఈజీగా మార్చేస్తుంటారని కొన్ని సన్నివేశాల్లో బేవార్సుగా దర్శకుడు చూపడం బాగోలేదు. అయితే క్రికెట్ అభిమాని గచ్చిబౌలి దివాకర్ పాత్రలో బ్రహ్మానందం పండించిన హాస్యం బాగుంది. అందమైన హీరో సిద్ధార్థ్, హీరోయిన్ తమన్నాను పెట్టుకొని కూడా ఈ చిత్రాన్ని అందంగా మలచలేకపోయిన అసమర్థునిగా దర్శకుడు కిషోర్‌కుమార్‌ను చెప్పుకోక తప్పదు.

చిత్రకథలోనికి వెళ్తే పల్లెటూరులో పెద్దమనిషి సుబ్రహ్మణ్యం (నాజర్)కు తన కుమార్తె గీత(తమన్నా) అంటే ఎంతో ఇష్టం. ఆమెకు జ్వర మొస్తే తగ్గను నిప్పుల గుండం తొక్కుతాడా పెద్దమనిషి. ఈ చర్యలో తండ్రి కాళ్లు కాలడంతో అవి తగ్గాలని గీత కూడా నిప్పుల గుండం తొక్కుతుంది. తండ్రిని వదలలేక వదలి సిటీకి చదువుకోను వెళ్లిన గీత, బంధువు గచ్చిబౌలి దివాకర్(బ్రహ్మానందం) ఇంట్లో దిగుతుంది. ఆ ప్రక్క ఇంట్లో ఫైలావచ్చీసుగా తిరిగే సిద్ధు(సిద్ధార్థ్) వుంటాడు. ఇతను అమ్మాయిలతో చేయని చిలిపి పనులుండవు. దీనిలో భాగంగా సిద్ధు, గీతనూ అల్లరి చేస్తాడు. ఒకానొక సందర్భంలో అతను ప్రదర్శించే ఔదార్యానికి గీత డంగై పోతుంది. అప్పటి నుంచి అతడ్ని ప్రేమించడం మొదలు పెడుతుంది. సిద్ధు తల్లితండ్రులు ప్రకాష్‌వర్మ (ప్రకాష్‌రాజ్), ప్రొఫెసర్ రాజ్యలక్ష్మి (రమ్యకృష్ణ) మనస్పర్ధలతో విడిపోయి వుంటారు. సిద్ధును గీత గ్రామానికి తీసుకెళ్లి తమ ప్రేమ గూర్చి తండ్రికి చెబుతుంది. అన్నీ తన ఇష్టంగా చేసే కూతురు, తనకు కాబోయే భర్తను స్వంతంగా ఎంచుకోవడంతో ఆయన ఆశ్చర్యపోతాడు. సిద్ధును కుటుంబ వివరాలు అడుగుతాడు. విడిపోయిన అతని తల్లితండ్రులను కలిపి తీసుకొస్తే తన కూతురినిచ్చి పెళ్లిచేస్తానని మెలిక పెడతాడు. సిటీకి తిరిగి వచ్చిన ప్రేమజంట ప్రకాష్‌రాజ్, రమ్యకృష్ణలను కలిపే పనిలో పడతారు. వారిద్దరూ చిన్నపాటి స్పర్ధతో విడిపోయి వుంటారు. పలు ప్రయత్నాలు చేసి వాళ్లు కలిసే అవకాశం లేదని సిద్ధు, గీతను తీసుకెళ్లి తాను ఓడిపోయానని ఆమె తండ్రికి అప్పజెప్పేసి వస్తాడు. సుబ్రహ్మణ్యంకు సిద్ధులోని నిజమైన ప్రేమికుడు నచ్చుతాడు. దీంతో కూతుర్ని తీసుకొని సిద్ధు వాళ్లింటికి వచ్చేసరికి ప్రకాష్‌రాజ్, రమ్యకృష్ణలు కలిసి కనపడడంతో చిత్రం ముగుస్తుంది. ఈ చిత్రంలోని కొన్ని సన్నివేశాలు హ్యాపీడేస్, పరుగు చిత్రాల్లోని సన్నివేశాల ఆధారంగా రూపొందాయని సాధారణ ప్రేక్షకునికి కూడా తెలిసి పోతుంది. శంకర్‌దాదా ఎంబిబిఎస్ చిత్రం తరహాలో హీరో అందర్నీ హత్తుకొనే సన్నివేశాన్ని కాస్త మార్చి నా ముఖాన్ని నీ చేతుల్లోకి తీసుకోమని హీరోయిన్, హీరోకు చెప్పడం నప్పలేదు. సిద్ధార్థ్, తమన్నా నుంచి పూర్తిస్థాయి నటనను దర్శకుడు రాబట్టుకోలేకపోయాడు. ప్రకాష్‌రాజ్, రమ్యకృష్ణ, నాజర్ పాత్రలు ఇటీవల వాళ్లు పోషించిన పలు చిత్రాల తరహాలోనే నడుస్తాయి. గోల్కొండ అందాలను కెమెరామెన్ విజయ చక్రవర్తి బాగా చూపాడు.

జిమ్‌కైత
పాగతోట, నెల్లూరు - 524 001.
ప్రకటనలకు
98489 66163
98489 66165
చందాలకు
98489 66190

సాగసులద్దే తోటమాలి రామలింగయ్య!

పచ్చని పొలాలు, చెట్లతో కూడిన ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఎవరైనా కోరుకొంటారు. ఇంటిని పచ్చని మొక్కలతో హరితవర్ణాన్ని తీసుకొని వచ్చేందుకు పరితపిస్తుంటారు పలువురు. ప్రకృతిని, పచ్చదనాన్ని తనదైన నైపుణ్యంతో అందరి ఇళ్లలోనూ, వాకిళ్లలోనూ, కూడళ్ల వద్ద గార్డెన్లను అందంగా తయారు చేస్తున్నాడు పైనం రామలింగయ్య. తోటపల్లిగూడూరు మండలం చింతోపు గ్రామానికి చెందిన ఆయన జిల్లాలోని పలు ప్రాంతాలు, గృహాలు, సంస్థలలో తోటలను శోభాయమానంగా తయారు చేసి వున్నాడు. పూలమొక్కలు, పండ్లమొక్కలు, గ్రాస్ తదితర రకాలన్నింటిని తనదైన శైలిలో పెంచుతూ పలువురి మన్ననలు అందుకొన్న గ్రాఫ్టింగ్ నిపుణుడు. అంటుకట్టడమే ప్రధానమని, అందులో మెళకువలు పాటిస్తే పండ్లతోటలు, పూల తోటలు కళకళలాడుతాయని చెప్పున్నాడు. హెర్బోచింగ్ గ్రాఫ్టింగ్ ద్వారా మామిడి, సపోటా మొక్కలు, వెన్నియర్‌గ్రాఫ్టును ఉపయోగించి మామిడి, సపోటాలను, సాఫ్ట్‌గ్రాఫ్ట్ ద్వారా మందారం, నిమ్మ, ఆడిమేనం, టి బడ్డింగ్

తోటపల్లి గూడూరు మండలం చింతోపు గ్రామానికి చెందిన రామలింగయ్య గృహాలు, సంస్థలలో తోటలను శోభాయమానంగా తీర్చిదిద్దడంలో చేయి తిరిగిన వ్యక్తి.





ద్వారా రోజా మొక్కలను బాగా పెంచవచ్చని చెప్పున్నాడు రామలింగయ్య. మామిడిలో బంగినపల్లి, నీలం, అంటు మామిడి, రసాలు, హిమపసందు, రొమానియా, గద్దమామిడి, మల్లిక, మలగూబా, సువర్ణరేఖ, ఆర్చాంజ్ తదితర రకాల మొక్కలను ఇళ్లలోనూ, తోటలలోనూ పెంచుకోవచ్చని, ప్రధానంగా బంగినపల్లి, నీలం మార్కెటింగ్‌కు అనుకూలంగా వుంటాయన్నారు. సపోటాలలోనూ పాలసపోట, కాలాపత్తి, క్రికెట్‌బాల్, ఏనుగ సపోట, బిళ్ల సపోట, పూల మొక్కలలో దాసాని, మందారం, రోజా, బటన్ రోజాలు, టెంకాయచెట్లకు సంబంధించి ఈస్బు కోస్బు, సన్నంగి, పిల్లలకోడి రకాలను తగిన మెళకువలు పాటించి బ్రహ్మాండంగా పెంచవచ్చని చెప్పున్నాడు. పూలు, పండ్ల మొక్కలు పెంపకంతోపాటు పెద్ద పెద్ద కార్యాలయాలు, ఇంటి ఆవరణలో ఎక్కువగా పెంచుకొంటున్న గ్రాసును తనకు గల నైపుణ్యంతో అతి సుందరంగా తీర్చిదిద్దడంలో దిట్ట రామలింగయ్య. మాస్ ఆక్వా, జెఆర్‌రెడ్డి గార్డెన్స్, మనుబోలు పవర్‌ప్లాంట్‌లతోపాటు పలు ట్రాఫిక్ ఐల్యాండ్‌లనూ తన గ్రాఫ్టింగ్ ద్వారా అందంగా ముస్తాబు చేయడం ఆయన పనితనానికి నిదర్శనం.



హంపి పీఠాధిపతి నుంచి బహుమతినందుకొంటున్న శ్రేయ.

నృత్యగానాల్లో మేటి శ్రేయ!

నెల్లూరు పొగతోటకు చెందిన 8వ తరగతి చిన్నారి పర్వేపల్లి శ్రేయ అటు శాస్త్రీయ సంగీతంలోనూ, ఇటు సాంప్రదాయ నృత్యాలలో పట్టు సాధించి సామాన్యులతో పాటు పీఠాధిపతుల ప్రశంసలు పొందింది.

శ్రావ్యమైన కంఠంతో గానం చేస్తుండడంతోపాటు నృత్యంలోనూ రాణిస్తూ చిన్నవయస్సులోనే అటు సరస్వతి, ఇటు నటరాజు ఆశీస్సులు అందుకొన్న ప్రతిభావంతురాలు సర్వేపల్లి నవమల్లిక శ్రేయ. అన్నమయ్య కీర్తనలు గానం చేసినా, సినీగీతాలను ఆలపించినా ఆ చిన్నారి గాత్ర మాధుర్యం ఎంతటి వారినైనా ఇట్టే ఆకట్టుకొంటున్నది. నగరంలోని రత్నం అకాడమి ఆఫ్ చిల్డ్రన్స్ ఎడ్యుకేషన్‌లో నాల్గవ తరగతి చదువుతున్న శ్రేయ చిన్ననాటి నుంచే పాటలు పాడడంపై ఉత్సుకత కనపరిచేది. కుటుంబ సభ్యులమధ్య తనకు తెలిసిన పాటలనే కూనిరాగాలు తీస్తుండేది. దీనికి తోడు తన కుటుంబంలోని వారికి సంగీతజ్ఞానం కాస్తోకూస్తో వుండడం ఆ చిన్నారికి ఎంతో దోహదపడింది. రెండుస్థర సంవత్సరాల వయస్సులోనే ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాలులో డాక్టర్లు నిర్వహించిన పోటీల్లో తనకు తెలిసిన పాటలను ముద్దుగా ఆలపించడంతో తనకు తెలియకుండానే మొదటి బహుమతి పొందింది. ఆ బహుమతిని, ప్రముఖుల అభినందనలు అందుకొన్న శ్రేయకు తగిన ప్రేరణ, ప్రోత్సాహం లభించి సంగీతంలో పట్టు సాధించాలని, సాధన చేయాలన్న పట్టుదల రావడం చూసిన ఆ పాప తల్లిదండ్రులైన డాక్టర్ అజయ్ కుమార్, డాక్టర్ లక్ష్మీశారదలు గురుముఖంగా శిక్షణనిప్పించడానికి పూనుకొన్నారు. మూడేళ్ల వయస్సులో శైలజ వాణిశ్రీ వద్ద శిష్యరికం చేసింది. ప్రథమ గురువైన ఆమె వద్ద శాస్త్రీయ సంగీతం నేర్చుకోవడం ప్రారంభించింది. దాంతోపాటు లలిత సంగీతంలోనూ ప్రవేశం పొందింది. సంగీత శిక్షణలో ఓనమాలు దిద్దుకొంటున్న శ్రేయకు ప్రముఖ సం

తరువ 14వ పేజీలో

మానసికఒత్తిడిని దూరం చేసే ధ్యానం!

నెల్లూరు పాదలకూరురోడ్డులో చెరువుకు దగ్గరగా వుండే రామచంద్రమిషన్‌లోని వాతావరణంతోనే సందర్శకులకు స్వాంతన చేకూరడం ఖాయం.

ఉరుకుల పరుగుల యాంత్రిక జీవనంలో మానసిక ఒత్తిడి అనేది ప్రతి ఒక్కరిలో ప్రస్ఫుటమౌతుంటుంది. దీని ప్రభావం అన్నింటి మీద వుంటుంది. ఈ అలసట, మానసిక ఒత్తిడి నుంచి బయటపడేందుకు ప్రశాంతతను అలవరచుకొనేందుకు ధ్యానం ఎంతగానో ఉపయోగపడుతుందనేది పలువురు చెబుతున్న మాట. ధ్యానంతో జీవన



వికాసం, మానసిక ప్రశాంతత అలవడుతుందని రుజువు చేస్తున్నది శ్రీరామచంద్రమిషన్. నెల్లూరు పొదలకూరు రోడ్డులో దీనికి సంబంధించి ధ్యాన కేంద్రం ఏర్పాటై వుంది. ప్రశాంత చిత్తానికి సహజమార్గంలో ధ్యానం ముఖ్యమని చెబుతూ అభ్యాసకులకు ధ్యానంలో శిక్షణనిచ్చి వారికి మానసిక ప్రశాంతతను అలవరచుకొనే వీలు కల్పిస్తున్నది రామచంద్రమిషన్. ఆధ్యాత్మికతకు నెలవైన సింహపురి సీమలో ఏర్పాటైన ఈ ధ్యాన కేంద్రం నెల్లూరు చెరువును ఆనుకొని చల్లనిగాలి, పచ్చని చెట్లు, ప్రకృతి సౌందర్యం నడుమ ఆహ్లాదకరమైన వాతావరణంలో వుండడం కేంద్రం ప్రత్యేకత. సహజమార్గం ద్వారానే మనసును ప్రశాంతంగా వుంచుకోవచ్చని, ఏకాగ్రత పెంపొందించుకోవచ్చని చాటి చెప్పున్నది రామచంద్రమిషన్. కళ్లు మూసుకొని చేసినంత మాత్రాన అది ధ్యానం కాదు. ఏకాగ్రత, దృఢచిత్తంతో మనసుని నిలకడగా వుంచడమే ధ్యానం. ఆత్మ సాక్షాత్కారానికి, మానసిక చింతనకు కుల, మత, వర్ణ, వర్గ విభేధాలు లేవని, ధనిక పేద తారతమ్యాలు లేకుండా ధ్యానం పట్ల ప్రజలలో చైతన్యాన్ని కల్గిస్తున్న సంస్థగా రామచంద్ర మిషన్ పేరు ప్రఖ్యాతులు గడించింది. హృదయాంతరాలలోని దివ్యతేజస్సును ఉద్దీపం చేసేలా, మనసుని లగ్నం చేస్తూ ధ్యానం చేయడం వలన ఏకాగ్రతను అలవరచుకొని, అనుకొన్న లక్ష్యాలను సాధించేందుకు, విజయాలు సొంతం చేసుకొనేందుకు, మనసులోని మలినాలను పటాపంచలు చేసుకొని నిర్మలంగా వుంచుకొనేందుకు ధ్యానం ఎంతగానో దోహదపడుతుందని రామచంద్ర మిషన్‌లోని అభ్యాసకులు అభిప్రాయపడుతున్నారు. ఫత్తేగడ్‌లో గురూజీ రామచంద్ర మహరాజ్ శోధన ఫలితంగా ఉద్భవించినదే ఈ సంస్థ. 1945లో ఉత్తరప్రదేశ్‌లో రామచంద్రమిషన్ ఏర్పాటైంది. 1963 నుంచి నెల్లూరులో దీని కార్యకలాపాలు సాగుతున్నాయి. ధ్యాన కేంద్రం మాత్రం 1993లో ఏర్పాటు చేశారు. ఆనాటి నుంచి ఈనాటి వరకు ప్రతి ఆదివారం ఇతర యోగాభ్యాసాలలో లేని ప్రాణాహుతి శక్తి ద్వారా, నిర్మలీకరణ ద్వారా అభ్యాసకులు మానసిక చింతనను ధ్యానంతో పొందుతున్నారు.

కాంగ్రెస్ టిక్కెట్లు

4వ పేజీ కొరవ

బ్యాంక్ ఛైర్మన్ వాకాటి నారాయణరెడ్డి ఎవరి పేరు చెప్తే వారినే అదృష్టం వరించవచ్చు. ఇక్కడ ఈసారి ఆడగాలి తోలే సూచనలు కనిపిస్తున్నాయి.

గూడూరులో వట్రా ప్రకాశరావును మార్చడం కూడా ఖాయం అంటున్నారు. ఆయనకు కూడా మళ్లీ ఎమ్మెల్యే కావాలన్న కోరిక పెద్దగా వున్నట్లు కనిపించడం లేదు. పదవిని ఏ రకంగానూ ఉపయోగపెట్టుకోవడం చేతకాని అమాయకవు బ్రహ్మ వట్రా ప్రకాశరావు. అటువంటి ఉత్తములు రాజకీయాలలో నెగ్గుకరాలేక పోవడం విచిత్రమేమీ కాదు. అయితే ఆయన స్థానంలో ఎవరు అన్నది ఇప్పటి వరకు నిర్ణయం జరిగినట్లు లేదు. నేదురుమల్లి జనార్దనరెడ్డి మదిలో మాత్రమే మెదులుతున్నదా పేరు. అది బయటకు రావాలంటే, ఢిల్లీ అధిష్టానం ఆమోద ముద్రపడాలి. అంతవరకు సస్పెన్స్ తప్పదు.

సర్వేపల్లిలో రాజకీయ అంబోతులు కుమ్ములాడుకొంటున్నాయి. ఆదాల ప్రభాకరరెడ్డి ఇక్కడ ఎమ్మెల్యే. అయితే తనకు ఎక్కడా అవకాశం లేదు కాబట్టి, ఈ సీటు తనకు కావాలని ఆనం రామనారాయణరెడ్డి ఉడుం పట్టు పడుతున్నాడు. ముఖ్యమంత్రి తమ జేబులో మనిషి కాబట్టి, తనకే ఖాయం అని ప్రచారం కూడా మొదలు పెట్టేశాడు. అయితే నీకోసం నేనెందుకు సీటు ఖాళీ చేయాలి, నాకంటే నువ్వేమి గొప్ప అని ఆదాల ప్రభాకరరెడ్డి అడ్డం పడుతున్నాడు. వీరిద్దరి మధ్య రాజీ కుదర్చలేక కాంగ్రెస్ పెద్దలందరూ తల పట్టుకొంటున్నారు. అయితే, రామనారాయణరెడ్డికి మనసులో కోరిక మాత్రం నెల్లూరు రూరల్‌లో పోటీ చేయాలని అట. సర్వేపల్లిలో కొత్తగా చేరిన తన పాత మండలాలలో తన పట్ల ఓటర్లు కోపంతో కుత కుత వుడుకుతున్నారని ఆయనకు బాగా తెలుసు. గత తొమ్మిదిన్నరేళ్లలో ఒక్కసారి కూడా చాలా గ్రామాలలోని కాలనీలలో ముఖం చూపించలేదాయన. వూళ్లోకి వచ్చినా రైతుల ఇంట విందారగించి పోవడం; తాము పనిబడి ఆయన ఇంటికి వెళ్లినా, కాకాజీ గోవర్ధన్‌రెడ్డిని కలవమని చెప్పి పంపేయడంతో పొదలకూరు, మనుబోలు మండలాలలో జనం రామనారాయణ మీద కత్తులు నూరుతున్నారు. ఆ మంటలో తానెక్కడ మాడి మసై పోతానని ఆయన భయం. అందుకే నెల్లూరు రూరల్‌కు వెళ్లాలని మనసులో కోరిక. అయితే ఆ సీటు తన అన్న ఆనం వివేకానందరెడ్డి కోరుతున్నారు. అన్నకు అడ్డం పోతే భూకంపాలొస్తాయని భయం. దానితో విధి లేక ఆదాల ప్రభాకరరెడ్డితో కొమ్ములానించి కుమ్ములాటకు దిగుతున్నాడు.

నెల్లూరు రూరల్ మీద ఆనం వివేకానందరెడ్డికి మనసు లగ్నమైంది. నెల్లూరునగరంలో పోటీ చేస్తే డిపాజిట్ కూడా రాదని ఆయనకు బాగా తెలుసు. అందుకే వలస ప్రయత్నం. కానీ అక్కడా, ఇక్కడ మాత్రమే కాదు, ఎక్కడ కూడా ఈసారి వివేకాకు టిక్కెట్ ఇచ్చే పరిస్థితి లేదు. ఆయన మీద సర్వే రిపోర్టులు చూసి ముఖ్యమంత్రికి మూర్ఛ వచ్చినంత పనౌతున్నది. రాష్ట్రంలోనే ఇంత కనిష్ట స్థాయిలో మార్కులు పొందినవారు మరొకరు లేరని వార్త. వూరకే ఆశపడి ఆయాస పడడం తప్ప ఆయనకు టిక్కెట్ రావడం జరిగేపని కాదని చెప్తున్నారు. నెల్లూరురూరల్ స్థానంలో రాజీ అభ్యర్థిగా ఆదాల ప్రభాకరరెడ్డిని దించాలని ఒక ఆలోచన. అదేదో తొందరగా చెప్తే నేను సిద్ధపడతాను కానీ, చివరి నిముషం వరకు నాన్చుడు వ్యవహారమైతే మాత్రం సర్వేపల్లి వదిలేది లేదని హెచ్చరిస్తున్నాడు ప్రభాకరరెడ్డి. ఆయన ఎక్కడ పోటీ చేసినా గెలుస్తాడని సర్వే నివేదికలు చెప్తున్నాయట. దానితో ముఖ్యమంత్రి ఆదాల ప్రభాకరరెడ్డి మనసు కష్టపెట్టే పని ఏదీ చేయకపోవచ్చు.

నెల్లూరు నగరంలో వివేకా స్థానంలో ఎవరు అన్నది తేలడం లేదు. ఇంత కాలం ఎవరో ఒకరి రాజకీయ అభ్యున్నతి కోసం ఇళ్లు, వళ్లు విడిచిపెట్టి శ్రమపడడంతోపాటు, రాజకీయ టక్కుటమార విద్యలన్నిటిలో ఆరితేరిన కోటంరెడ్డి శ్రీధరరెడ్డి పేరు ఒకటి పరిశీలనలో వుంది. వివేకా మాత్రం, నేను చెప్పిన బిసి లేదా మైనారిటీలకు అవకాశం ఇస్తే, కష్టపడి పని చేస్తానని చెప్తున్నాడు.

కోవూరులో పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి పేరు దాదాపుగా ఖరారైనట్లే లెక్క. సర్వే రిపోర్టులు అనుకూలంగా వచ్చాయట ఆయనకు. పోలంరెడ్డికి ముఖ్యమంత్రి, నేదురుమల్లి జనార్దనరెడ్డితో పాటు, పిసిసి అధ్యక్షుడు డి.శ్రీనివాస్ మద్దతు కూడా వుంది. ఏదో మాయ చేసి వశపరచుకొన్నాడు డిఎస్‌ను.

జిల్లాలో కాంగ్రెస్ టిక్కెట్ల పరిస్థితి ఇప్పటికి ఇదీ.

ప్రకటన (డాక్యుమెంటు పోయినది)

[illegible] 13.12.1984 [illegible] 7630/1984 [illegible] A.P.State Electricity Board Employees [illegible]

N.Sreenivasulu Reddy
Advocate
2nd Street, Rameshreddy Nagar, Nellore.

కస్తూరిదేవి

4వ పేజీ కొరవ

మాగుంట పార్వతమ్మ వంటి పెద్దలు చాలా మంది వున్నారు. జివికె వంటి గొప్ప పారిశ్రామికవేత్త అధ్యక్షుడిగా వున్నారు. తమకు సంబంధం లేకుండానే, తమ పేరుతో జరుగుతున్న ఈ పాపాలకు హారు ప్రజలకు సమాధానం చెప్పవల్సి వస్తున్నాదిప్పుడు. పార్వతమ్మ గారు కొంచెం చొరవ చూపి, దేజారిపోయిన స్థలాన్ని తిరిగి స్కూలుకు దక్కేట్లు చూడడం ధర్మం. ఆమెకు చదువు నేర్పిన స్కూల్ ఇది. అదిట్లా పాడుపడి పోవడం చూస్తూ వూరకుంటే ఎట్లా?

శ్రేయ

13వ పేజీ కొరవ

గీత విద్వాంసులు డి.వి.సురేష్‌రావు లాంటి గురువు దొరకడంతో ఆ బాలిక ప్రతిభకు తగిన మెరుగులు దిద్దుకొనే అవకాశం లభించింది. ఒక వైపు సంగీత శిక్షణ పొందుతునే నృత్యంపై ఉన్న ఆసక్తితో ప్రఖ్యాత నృత్య శిక్షకురాలు సురభి గాయత్రి వద్ద భరతనాట్యాన్ని అభ్యసించింది. నగరంలో ప్రతి ఏడాది క్రమం తప్పకుండా జరిగే త్యాగరాజ ఉత్సవాలలో శ్రేయ చేసిన గానం విన్న మైసూరు దత్తపీఠాధిపతి గణపతి సచ్చిదానందస్వామి ఆశీస్సులు అందజేశారు.

చేతివాటం

11వ పేజీ కొరవ

చేపట్టేవిధంగా ఈ శాఖ అధికారులు ప్రణాళికలు తయారు చేసి వున్నారు.

జిల్లాలోని ఎన్ని మండలాల్లో ఎన్ని చెరువులు, కాల్వలు ఇప్పటివరకు ఆధునీకరించారు? ఎన్నిటికి మరమ్మత్తులు చేశారు? ఎన్ని నిధులు ఖర్చు చేశారన్న పూర్తి వివరాలు అధికారుల వద్ద లభించడం లేదు. నీటిపారుదల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జరిగే పనుల గురించి పట్టించుకొనే అధికారే కరువయ్యాడు. ఇప్పటికైనా జిల్లా అధికార యంత్రాంగం స్పందించి జిల్లాలో జరుగుతున్న నీటిపారుదల పనులపై దృష్టిసారించాల్సిన అవసరం వుంది.

నడిచేదెట్లా

9వ పేజీ కొరవ

మహిళ తన నాలుగు సవర్ల గొలుసు అగంతకులు లాకెళ్లినట్లు స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. గొలుసు దొంగలను పట్టుకోను ఓ ప్రాంతంలో నిఘా వుంచితే మరోచోట చోరీకి పాల్పడుతున్నట్లు పోలీసులు చెబుతున్నారు. అయినా దొంగలు పోలీసులకంటే తెలివి తక్కువ వారా ఏమిటి? గొలుసు దొంగల పట్ల పోలీసుల వుదాసీన వైఖరి తగనుగాక తగదు.

కాంట్రాక్టర్ హవా

8వ పేజీ కొరవ

టేనే వాంతి వచ్చేలా వుండడంతో గతిలేని ఇరవై, ముప్పై మంది రోగులు తప్ప మిగతా 150 మంది బయట నుంచే భోజనం తెప్పించుకొని తింటున్నారు. కానీ ఆమె ఎంతమంది హాస్పిటల్‌లో వుంటే ఆ లెక్కే చూపించి నెలసరి బిల్ డ్రా చేస్తుంది. ఆసుపత్రి సూపరింటెండెంట్, ఆర్‌ఎంఓతోపాటు ఏ డాక్టర్, పారామెడికల్ సిబ్బంది పొరపాటున కూడా అన్నపూర్ణమ్మను 30 మందికి అన్నం పెట్టి 200 మందికి డబ్బులు డ్రా చేశావని అడగరు.

స్మశానమే

మొదటి పేజీ కొరవ

జిల్లాల వాళ్లు మనవాళ్లను రాజకీయంగా ఎదగనివ్వరు. అటు తెలంగాణాలో, ఇటు ఆంధ్రాలో కూడా రెడ్లకు రాజకీయ అధికారం అరుదై పోతుంది. నేను వుండగా అది జరగనివ్వను...., అని కొంత ఆవేశంగా మాట్లాడాడట ముఖ్యమంత్రి.

సోమిరెడ్డి దీక్ష

4వ పేజీ కొరవ

సులు దీక్షా శిబిరం వద్ద తమ భుజబలం మొత్తం ప్రదర్శించారు. శిబిరంలో వున్న వారిని బియ్యం బస్తాల మాదిరి ఎత్తి రోడ్లోకి విసిరేశారు. అదృష్టం బాగుండి తలలు పగలలేదు కానీ, ఆ దురుసు ప్రవర్తన చూసిన వారికి భయం కొల్పింది. మూడురోజుల నుంచి అన్నం మానేసి కూర్చుంటే, ఎందుకోసమీ దీక్ష అని అడగడానికి ఒక్క అధికారిని కూడా పంపకుండా ఈ దౌర్జన్యం ఏమిటని సోమిరెడ్డి ఎంత గొంతిగినా పోలీసులు పట్టించుకోలేదు.

పెన్షన్లు

8వ పేజీ కొరవ

యక సంఘ సభ్యులంతా ఈ పథకంలో చేరడానికి అర్హులని, అయితే వీళ్లకు ఈ సంఘాల్లో ఒక ఏడాది సీనియారిటీతోపాటు తెల్ల రేషన్‌కార్డు వుండాలన్నారు. ఈ పథకాన్ని భవిష్యత్తులో అంగన్‌వాడీ కార్యకర్తలకు అనువర్తింపజేస్తామన్నారు.

కాంగ్రెస్‌నేతలు

8వ పేజీ కొరవ

సిద్ధం. నాకు పిస్టల్ లేదు, లైసెన్సు లేదు. ప్రాణభయం లేదు కనుకే ఆ అవసరం లేదన్నారు.

ఆకలి కేకలు

7వ పేజీ కొరవ

స్థితి ఏర్పడింది. విద్యాశాఖాధికారులు జోక్యం చేసుకొని ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఆహారం విద్యార్థులకు అందేలా చర్యలు చేపట్టాలని మండలంలోని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు కోరుకొంటున్నారు.

ఉపాధిహామీ

5వ పేజీ కొరవ

లంలో 5.50కోట్ల రూపాయల పనులు జరిగాయి. మూడవ స్థానంలో వెంకటగిరి నియోజకవర్గంలోని డక్కిలి మండలం నిలిచింది.

సర్వే అస్త్రాలు

16వ పేజీ కొరవ

కోరే సీట్లలో మీ పరిస్థితి ఏమీ బాగా లేదు, కావాలంటే ఈ సర్వే చూడండని బుకాయిస్తున్నాడట. దానితో ఆ మూడు పార్టీలు కూడా సర్వేలు చేసేవారు ఎక్కడ దొరుకుతారా అని వెతుకులాట మొదలు పెట్టాయి. తాము ఏదో ఒక సర్వే చేయించి, మా సీట్లలో మా పరిస్థితి మెరుగ్గా వుందని ఎదురు బూటకం ఆడితే తప్ప చంద్రబాబు మాయను మించలేమని నిశ్చయానికి వచ్చారు వారు. సర్వే ముల్లును సర్వే ముల్లుతోనే తీయాలని చూస్తున్నారు.

నిధుల స్వాహా

6వ పేజీ కొరవ

తర్వాతే ఆన్‌లైన్ పద్ధతిలో బిల్లు డ్రా చేస్తారు. బేస్‌మెంట్ లెవల్‌లో లబ్దిదారులతో ఒక ఫోటో, లింటల్, స్లాబ్ లెవల్లో ఒక్కో ఫోటోను తీసి ఇంటర్నెట్‌లో పెట్టిన తర్వాతే బిల్లులు మంజూరవుతాయి. కాని నిబంధనలు తుంగలో తొక్కి తమ ఇష్టానుసారం చేస్తున్నారు.

ఇందిరమ్మ ఇళ్లు

6వ పేజీ కొరవ

లైన్లను రిలయన్స్ సంస్థ ధ్వంసం చేయడంతో ఉద్రిక్త పరిస్థితి తలెత్తింది. కృష్ణాపట్నం నుంచి అక్కాటిపాలెం వరకు నీటి సరఫరా కోసం పైపులైన్లను వేసి వున్నారు. చుట్టు ప్రక్కల గ్రామాలలోని ప్రజలకు వీటి ద్వారానే మంచి నీటి సరఫరా జరుగుతున్నది. అలాంటి పైపులైన్లను రిలయన్స్ సంస్థ నిర్వాహకులు తమ పనుల కోసం ధ్వంసం చేయడంతో గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

రాజకీయం

6వ పేజీ కొరవ

బిజెపికి ఆత్మకూరు నియోజకవర్గంలో కొంత బలం వుంది. అయితే గత ఎన్నికలలో ఆర్థికంగా సహాయపడిన బొల్లినేని కృష్ణయ్య కాని, ఆయన కుటుంబ సభ్యులు కాని పోటీ చేసినట్లయితే బిజెపి పోటీ నుంచి తప్పుకొనేలా వుంది.

జిత్తులు

మొదటి పేజీ కొరవ

వలె చూసుకొనే విషాద పరిస్థితి. ఈ నేపథ్యంలో చివరి రోజు సభను సాంప్రదాయాలకు భిన్నంగా నడిపించాడు ముఖ్యమంత్రి. ఒక వ్యూహం ప్రకారం స్పీకర్‌తో ముందుగానే ఒప్పందం కుదుర్చుకొని వచ్చి, ప్రతిపక్షానికి మాట్లాడే అవకాశం లేకుండా చేసి పారేశాడు.

ముందు రోజు ఎమ్మెల్యేల మీద మార్షల్స్ చేసిన దౌర్జన్యం, కొందరికి నెత్తుటి గాయాలు కావడం, వాటిపై రోశయ్య వంటి ముసలి నేతలు కూడా వెకిలిగా మాట్లాడడం, సాక్షి పెట్టుబడుల అక్రమాలపై విచారణకు ప్రభుత్వం అంగీకరించక పోవడం వంటి అంశాలు లేవనెత్తి ముఖ్యమంత్రిని నిలదీయాలని సమాయత్తమై వచ్చాయి ప్రతిపక్షాలు. కానీ ముఖ్యమంత్రి మాత్రం చాలా తెలివిగా వ్యవహరించాడు. మొదట అప్రాప్రియేషన్ బిల్లులు ప్రవేశ పెట్టించాడు. వాటి ఆమోదం తప్పనిసరి కాబట్టి, కొంత సమయం గడిచిపోయింది. ఆ వెంటనే తెలంగాణా మీద ప్రకటన చదివాడు. సాధారణంగా తాను మాట్లాడేటప్పుడు ప్రతిపక్షాలు గోల చేస్తుంటే, స్పీకర్ పోడియం ముందు నిలబడి నినాదాలు చేస్తే, సభ ఆర్డర్‌లో లేదు కాబట్టి, ప్రసంగం ఆపుతారు. స్పీకర్ కూడా సభ్యులు తమ సీట్లలోకి వెళ్లే వరకు ఎవరికీ మాట్లాడే అవకాశం ఇవ్వడు. పోడియం ముందు నుంచి సభ్యులు వెళ్లకపోతే సభను వాయిదా వేస్తారు. కానీ ఇక్కడ మాత్రం, ఎమ్మెల్యేలు తన ఎదుట నిలబడి గొంతు చించుకొని అరుస్తున్నా, కాగితాలు చించి కుప్పపోస్తున్నా పట్టించుకోలేదు. ముఖ్యమంత్రి కూడా అవేవీ తనకు వినవడనట్లే తెలంగాణా ప్రకటన పూర్తిగా చదివేశాడు. ఆ ప్రక్క క్షణంలోనే స్పీకర్ సభను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించి లేచి వెళ్లిపోయాడు. అంటే, అంటే చిన్నపాటి వీడ్కోలు ప్రసంగాలు, ధన్యవాదాలు, పలకరింపులు లేకుండా 12వ శాసనసభ ముగిసిపోయింది.

రాజకీయ అడ్డంకి

7వ పేజీ కొరవ

బొమ్మలా వచ్చే పొయ్యేవారికి కన్పిస్తున్నది. దీనిపై ఆర్అండ్‌బి అధికారులు మాకెందుకొచ్చిన గొడవ, కరవమంటే కప్పకు కోపం, విడవమంటే పాముకు కోపం అన్న చందంగా వుంది. అందుకే గమ్మనుంటున్నాం అంటున్నారట. రాజకీయాలు ఎంతగా దిగజారిపోతున్నాయో ఈ సంఘటన రుజువు చేస్తున్నది.

సోమశిల జలాల తరలింపు అక్రమం!

సోమశిల జలాలను అక్రమంగా తరలించడంపై గత కొంత కాలంగా తెలుగుదేశం, కమ్యూనిస్టు పార్టీలు తమ అభ్యంతరాన్ని నిరసనలూ పలు రకాలుగా, పలు విధాలుగా వ్యక్తం చేస్తున్నాయి. ఎన్ని చేసినా జిల్లాలోని కాంగ్రెస్ నేతలు, మంత్రులు, శాసనసభ్యులు ఎవ్వరూ ఒక్క మాట కూడా మాట్లాడక పోవడంతో జిల్లా వాసులలో ప్రభుత్వ తీరువట్ల ఆగ్రహం వ్యక్తమౌతున్నది. దీనిని మరింతగా ఉధృతం చేసి అక్రమ నీటి తరలింపును నిలిపి వేయాలన్న డిమాండ్‌ను సాధించేందుకు తన ప్రాణాలను పణంగా పెట్టి తెలుగుదేశం పార్టీ



సోమశిల జలాల అక్రమ తరలింపును నిరసిస్తూ నెల్లూరులో ముఖ్యమంత్రి దివిబొమ్మను దగ్ధం చేస్తున్న నైటినాయుడు, ఆయన అనుచరులు.

జిల్లా అధ్యక్షుడు సోమిరెడ్డి చంద్ర మోహన్‌రెడ్డి గాంధీబొమ్మ సెంటర్‌లో ఆమరణ నిరాహారదీక్ష చేపట్టారు. ఫిబ్రవరి 9వ తేదీన ప్రారంభించిన దీక్షలకు సిపిఎం, సిపిఐ, బిజెపి, ప్రజాసంఘాల నుంచి మద్దతు లభించింది. సోమశిల రిజర్వాయర్ డెడ్‌స్టోరేజ్‌లోని 4.8 టిఎంసిల నీటిని కడప, అనంతపురం జిల్లాల ప్రజలకు దాహార్తిని తీర్చే నెపంతో ముఖ్యమంత్రి 'కుమారుడు జగన్మోహన్‌రెడ్డి, బ్రాహ్మణి స్టీల్స్ అధినేత గాలి జనార్దన్‌రెడ్డిలు నిర్మిస్తున్న రఘురాం సిమెంట్ ఫ్యాక్టరీకి నీటిని అందించేందుకు ప్రభుత్వం అడ్డగోలుగా జీవో నెంబర్ 130ని విడుదల చేయడంతో జిల్లా ప్రజలు తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు. అక్రమనీటి తరలింపుపై ఒక్కమాటకూడా మాట్లాడని కాంగ్రెస్ శాసనసభ్యులు, మంత్రులు దానిని సమర్థించడం, అంతేకాక సముద్రపు నీటిని మంచినీటిగా మార్చి ఆ నీటిని రైతులకు అందజేస్తామని ప్రకటనలు చేయడం, ఆమరణ నిరాహారదీక్ష చేపట్టిన సోమిరెడ్డిని వ్యంగ్యంగా విమర్శించడం, కడప జిల్లాకు నీటిని తరలిస్తే ఏమి, అదేమన్నా పాకిస్తానా అనడంపై ప్రజల నుంచి నిరసన వ్యక్తమౌతున్నది. గతంలో ముద్దాసికు త్రాగునీరు అందిస్తేనే సహించలేక మంత్రి రామనారాయణరెడ్డి నిరసన దీక్ష చేపట్టి, తలకు పిస్టల్ గురి పెట్టుకొని, నేడు నీటి తరలింపును సమర్థించడంపై విమర్శలు వ్యక్తమౌతున్నాయి. జిల్లాలోని కాంగ్రెస్ నేతల తీరుపై పలువురి ప్రజల అభిప్రాయాలు ఈ విధంగా వున్నాయి.

అన్యాయం!



సోమశిల డెడ్ స్టోరేజి నీటిని అక్రమంగా కడపకు తరలించడం అన్యాయం. జగన్మోహన్ రెడ్డి, గాలి జనార్దన్ రెడ్డిలు కడుతున్న సిమెంట్ ఫ్యాక్టరీలకు ఈ నీటిని తరలిస్తున్నా ప్రశ్నించే ధైర్యం ఒక్క కాంగ్రెస్ నేతకూ లేకపోవడం బాధాకరం. ప్రజల ఓట్లతో గెలిచి అధికారం అనుభవిస్తున్న మంత్రులు, ఎమ్మెల్యేలు, ఆ ప్రజలకే ద్రోహం చేయడం క్షమించరాని నేరం.

గుడ్లూరు శ్రీధర్‌నాయుడు,
సాత్‌ఆములూరు.

చేతకాని దద్దమ్మలు!



జిల్లా ప్రజల అవసరాలకు వినియోగించాల్సిన సోమశిల నీటిని తన కుమారుడి ఫ్యాక్టరీల అవసరాల కోసం ముఖ్యమంత్రి తరలిస్తుంటే జిల్లాలోని ఒక్క కాంగ్రెస్ శాసనసభ్యుడు, మంత్రులు ప్రశ్నించక పోవడం వారి చేతకాని తనానికి నిదర్శనం. ప్రజల నోరుకొట్టి నీరు ఇతర జిల్లాలకు తరలిస్తున్నా, ముఖ్యమంత్రి వద్ద మెప్పు పొందేందుకు జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు అది పెద్ద తప్పుకాదన్నట్లు మాట్లాడడం సిగ్గుచేటు. దీనికి తగిన మూల్యం వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ చెల్లించుకొనడం ఖాయం.

మద్దిన గోపాల్‌నాయుడు, *సాత్‌ఆములూరు.*

దారుణం!




జిల్లా అవసరాలకు వినియోగించాల్సిన సోమశిల నీటిని ప్రక్క జిల్లాలకు తరలించడం దారుణం. ఇంత జరుగుతున్నా అధికార పార్టీ నాయకులు దీనిపై స్పందించకుండా వుండడం బాధాకరం. జిల్లా ప్రజల డిమాండ్‌కు తలొగ్గి ప్రభుత్వం వెంటనే ఆ ప్రయత్నాన్నివిరమించుకోవాలి. లేదంటే ప్రజల ఆగ్రహాన్ని చవిచూడాల్సి వుంటుంది.

సుబ్బురామిరెడ్డి,
ముత్తుకూరు.

ఎన్‌కౌంటర్లపై హైకోర్టు తీర్పు సముచితం!


రాష్ట్రంలో జరిగిన ఎన్‌కౌంటర్లకు సంబంధించి రాష్ట్ర హైకోర్టు ఇటీవల సంచలనాత్మకమైన తీర్పును వెల్లడించింది. ఎవరైనా ఆత్మరక్షణ కోసం ఎదుటి వ్యక్తిని హత్య చేస్తే హత్య చేసిన వ్యక్తిపై 302 సెక్షన్ క్రింద పోలీసులు కేసు నమోదు చేయడంతోపాటు అరెస్టు కూడా చేస్తారు. కేసు విచారణ సమయంలో ముద్దాయి తాను ఆత్మరక్షణ కోసమే ఎదుటి వ్యక్తిని హత్య చేశానని నిరూపించుకొంటేనే నిర్దోషిగా విడుదలయ్యే అవకాశం వుంటుంది. రాష్ట్రంలో గత పదేళ్ల నుంచి వివిధ విప్లవ సంస్థలకు చెందిన నాయకులు, కార్యకర్తలను పోలీసులు పట్టుకెళ్లి ఎన్‌కౌంటర్ పేరిట కాల్చి చంపుతున్న సంఘటనలపై పెద్ద దుమారం రేగింది.

ముఖ్యంగా మావోయిస్టు పార్టీకి చెందిన నాయకులే బూటకపు ఎన్‌కౌంటర్లలో ఎక్కువ మంది మరణించారు. బూటకపు ఎన్‌కౌంటర్లను నిలిపివేయాలని, పోలీసులు చేసిన అన్ని ఎన్‌కౌంటర్లపై విచారణ చేపట్టాలని ఎన్నో సంవత్సరాల నుంచి పౌరహక్కుల సంఘాలు ఆందోళనలు చేస్తూనే వున్నాయి. హక్కుల సంఘాల ఆందోళనకు ప్రభుత్వం దిగిరాక పోవడంతో రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించి పిటీషన్ దాఖలు చేసుకొన్నారు నాయకులు. హక్కుల సంఘాల పిటీషన్లపై పూర్తిస్థాయి విచారణ చేపట్టిన హైకోర్టు ఎన్‌కౌంటర్లలో పాలుపంచుకొన్న పోలీసులపై కేసు నమోదు చేయాలని సంచలన తీర్పు ప్రకటించింది. ఇంతకు ముందు జరిగిన అన్ని ఎన్‌కౌంటర్లలో పాల్గొన్న పోలీసులపై విచారణ చేయాలని డిమాండ్ చేస్తున్నారు పౌరహక్కుల సంఘం నేతలు.



హైకోర్టు ప్రకటించిన తీర్పుపై పోలీసు వర్గాల్లో కలవరం మొదలవగా ఎన్‌కౌంటర్ల బాధిత కుటుంబాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. ఎన్‌కౌంటర్ సంఘటనలో పాల్గొన్న పోలీసుల పేర్లు వెల్లడించడంతోపాటు వీరిపై కేసు నమోదు చేసి సంబంధిత మెజిస్ట్రేటుకు అందజేయాలన్నదే హైకోర్టు తీర్పు ముఖ్య వుద్దేశ్యం. జిల్లాలో తొలిసారిగా సిపిఐ (ఎంఎల్) రెడ్‌ఫ్లాగ్ గ్రూపులకు చెందిన ఎల్లంకి చెంచునాయుడు, పి.అజయ్ కుమార్‌లు 1986 సంవత్సరంలో అదృశ్యమయ్యారు. వీరి ఆచూకి ఇప్పటికీ మిస్టరీగానే మిగిలిపోయింది. వీరిద్దరిని పోలీసులే కిడ్నాప్ చేసి తెలంగాణ ప్రాంతంలో కాల్చి చంపి వుంటారని కుటుంబ సభ్యుల ఆరోపణ. ఇప్పటి వరకు జిల్లాకు చెందిన ఏడుగురు ఎన్‌కౌంటర్లలో ప్రాణాలు కోల్పోయారు. కొదవలూరు మండలం యల్లాయపాళెంకు చెందిన ఉదయ కుమార్, ఓజిలి మండలం ఆర్వేనిపాడుకు చెందిన శివ, అల్లూరుకు చెందిన కృష్ణ, నెల్లూరు నగరానికి చెందిన సంధ్య, ఆనంద్, కోవూరు సమీపంలోని గుమ్మళ్లదిబ్బకు చెందిన ఆనంద్, కావలికి చెందిన రియాజ్, దగదర్తికి చెందిన రాచూరి మాల్యాదిలు బయట జిల్లాల్లో జరిగిన ఎన్‌కౌంటర్లలో మరణించారు. తాజాగా హైకోర్టు ప్రకటించిన తీర్పుపై మృతుల కుటుంబ సభ్యులతోపాటు వివిధ సంఘాల నాయకులు వెల్లడించిన అభిప్రాయాలు దిగువనిస్తున్నాం.


హైకోర్టు తీర్పు అమలు చేయాలి!



రాష్ట్రంలో జరుగుతున్న ఎన్‌కౌంటర్లపై రాష్ట్ర హైకోర్టు ప్రకటించిన తీర్పును అమలు చేయాలి. విప్లవ సంస్థలలో పని చేస్తున్న వారిని అకారణంగా పట్టుకొని కాల్చిచంపి బూటకపు ఎన్‌కౌంటర్ కథ అల్లుతున్నది ప్రభుత్వం. హైకోర్టు తీర్పుతోనైనా పోలీసులలో, ప్రభుత్వంలో మార్పు రావాలి.

కొమర రమణమ్మ, మృతుని తల్లి

తీర్పు హర్షణీయం!



ఎన్‌కౌంటర్లలో పాల్గొన్న పోలీసులపై తప్పకుండా కేసులు నమోదు చేయాలంటూ హైకోర్టు వెలువరించిన సంచలన తీర్పు హర్షించదగ్గ పరిణామం. ఎన్నో సంవత్సరాల నుంచి బూటకపు ఎన్‌కౌంటర్లపై ఆందోళనలు చేపట్టినా దిగిరాని ప్రభుత్వం హైకోర్టు తీర్పుతో దిగిరాక తప్పని పరిస్థితి ఏర్పడింది. పోలీసులపై కేసులు నమోదు చేస్తే బూటకపు ఎన్‌కౌంటర్లకు స్వస్తి పలికే అవకాశం వుంటుంది.

ఈదల వెంకయ్య, అమరుల బంధుమిత్రుల కమిటి కన్వీనర్.

హైకోర్టు తీర్పు చెంపదెబ్బ!



ఇటీవల రాష్ట్ర హైకోర్టు ప్రకటించిన తీర్పు ఇటు ప్రభుత్వానికి అటు పోలీసులకు మింగుడు పడటం లేదు. ఎన్‌కౌంటర్లలో పాల్గొన్న పోలీసులపై కేసులు నమోదు చేయాలని పౌరహక్కుల సంఘం దాఖలు చేసిన పిటీషన్లపై హైకోర్టు తీర్పు ప్రకటించడం శుభపరిణామంగా భావిస్తున్నాం. అయితే ఈ తీర్పును అమలు చేసే బాధ్యత కూడా పోలీసు అధికారులదే కావడం అనుమానాలకు తావిస్తుంది.

ఐ.వెంకటేశ్వర్లు,
జిల్లా కార్యదర్శి, పౌరహక్కుల సంఘం.

20ఏళ్ల అధికారం - నాడీ శాస్త్ర జోస్యం!

వైఎస్ రాజశేఖరరెడ్డి రానున్న ఇరవయ్యేళ్లపాటు ముఖ్యమంత్రిగా కొనసాగుతారని నాడీశాస్త్రం జోస్యులు చెప్పారట. తమిళనాడులోని చిదంబరం వైదీశ్వరన్ కోయిల్ బ్రాహ్మణులు కొందరు నాడీశాస్త్రంలో ప్రసిద్ధులు. వేలిముద్రలు చూసి, జాతకాలు చెప్పేస్తుంటారు వారు. 1999 ఎన్నికలకు ముందు వైఎస్ రాజశేఖరరెడ్డి తన ఆప్తమిత్రుడు కెవిపి రామచంద్రరావుతో కలిసి చిదంబరం వెళ్లి నాడీ శాస్త్రం చెప్పించుకొన్నారట. మీరు రేపటి ఎన్నికలలో ప్రతిపక్ష పాత్ర పోషించక తప్పదు, కానీ ఆ తర్వాత జరిగే ఎన్నికలలో అధికారం మీ చేతికి వస్తుంది. ఒకసారి సింహాసనం అధిష్టిస్తే, ఇక ఆ తర్వాత ఇరవయ్యేళ్లపాటు అది మిమ్మల్ని వదలి పెట్టదు... అని చెప్పారట జోస్యులు. దాన్ని ప్రగాఢంగా నమ్మినందువల్లే వైఎస్ తాను ఇరవైఏళ్లపాటు ముఖ్యమంత్రిగా వుంటానని పదే పదే చెప్పున్నాడు. టిడిపి మహాకూటమి, చిరంజీవి ప్రజారాజ్యం ప్రభంజనాలు చూసి కాంగ్రెస్‌వాదులందరూ చలిజ్వరం తెచ్చుకొంటున్నా ఆయన మాత్రం మళ్లీ గెలిచి తీరుతామని ధీమాగా వుంటున్నారు. ప్రజా తీర్పును ఈ నాడీ శాస్త్ర జోతిష్యం ఎంతవరకు ప్రభావితం చేయబోతుందో వేచి చూడాలి.

చంద్రబాబు సర్వే అస్త్రాలు!


రాష్ట్రంలోని అందరు రాజకీయ నాయకులలో సర్వేల పిచ్చి పట్టి వుంది ఇప్పుడు. దాదాపుగా అన్ని పార్టీలు ఎవరో ఒకరిని పట్టుకొని తమకు చేత నైన రీతిలో సర్వేలు జరిపించుకొంటున్నాయి. జాతకాల పిచ్చిని తలపింప చేస్తున్నదీ సర్వే వ్యామోహం. అయితే తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు మాత్రం ఈ సర్వేలను ఒక అస్త్రంగా మలచుకొని మహాకూటమి పార్టీల నెత్తిన టోపీ పెట్టడానికి ప్రయత్నిస్తున్నాడు. సిపిఎం, సిపిఐ, టిఆర్ఎస్‌లు కోరుతున్న స్థానాల మీద ప్రయోగిస్తున్నారు ఈ అస్త్రాన్ని. మీరు

కొరవ 14 పేజీలో

ఆ 70 మంది... అంతే సంగతులు!

సిట్టింగ్ ఎమ్మెల్యేల మీద ముఖ్య మంత్రి వైఎస్ తాజాగా జరిపించిన సర్వేలో కూడా పాత ఫలితమే వచ్చిందని తెలుస్తుంది. 70 నుంచి 80 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలకు గెలిచే అవకాశం లేదని గతంలో జరిపిన సర్వేలన్నీ దృవీకరించాయి. అయితే ప్రజారాజ్యం కొద్దిగా పుంజుకొన్న నేపథ్యంలో ప్రభుత్వ వ్యతిరేకత ఓట్లు చీలడం, ముక్కోణపు పోటీలో తెలుగుదేశం బలహీనపడడం వంటి పరిణామాలు జరుగుతాయి కాబట్టి, వీరు గెలిచే అవకాశాలు ఏమైనా మెరుగయ్యాయా అని అధ్యయనం చేయించాడట ముఖ్యమంత్రి. కానీ దాని ఫలితం చూస్తే, ఆ డెబ్బై మంది గోవిందా కొట్టడం ఖాయమని తేలడంతో ఆశ్చర్యపడుతున్నారాయన. తెలంగాణాలో కొంతవరకు పరిస్థితి బాగా వుందని; అయితే రాయలసీమ ఎమ్మెల్యేలు మాత్రం మరీ గబ్బు పట్టిపోయి వున్నారని; కోస్తాలో కూడా అదే పరిస్థితని తేల్చిందట కొత్త సర్వే. కాంట్రాక్ట్ పనులు, టెండర్ల గోల్మాల్, భూ ఆక్రమణలు, నియోజకవర్గాలలో ప్రతి పనికీ లంచాలు, ప్రజల పట్ల దురుసు ప్రవర్తన వంటి కారణాల వల్ల ప్రజలు ఎమ్మెల్యేల మీద కసిగా వున్నారని, ఎట్టి పరిస్థితులలో వారికి ఓటు వేయరని తేలిపోయింది. ఇప్పుడు వీరందరినీ ఎట్లా పక్కన పెట్టాలి అన్నది చిక్కు ప్రశ్న. కానీ పెట్టక తప్పదన్నది తేలిపోయిన నిజం. కష్టమే పాపం ముఖ్యమంత్రికి.

ఉత్తరక్రియలు



న్యాయశాస్త్రంలో పట్టభద్రుడు, గాంధేయవాది,
కీర్తి ప్రతిష్టలు తెచ్చిన మా ఇంటి దైవం,
మీ నిండైన చిరునవ్వు, స్వచ్ఛమైన ప్రేమాభిమానాలు
జన్మజన్మలకు మరువలేనివి.
మీ జ్ఞాపకాలే ఊపిరిగా, ఆలంబనగా చేసుకొని జీవిస్తున్నాం
మిమ్మల్ని ఆదర్శంగా భావిస్తూ...
అందరి హృదయాలలో చిరస్థాయిగా నిలచిన
మీ మహోన్నత ఆశయం
ఎన్నటికీ మరువలేనిది.
మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని
దేవుని ప్రార్థిస్తూ...
శోకతప్త హృదయాలతో...



: పెద్దకర్మ :
తేది 18-02-2009 బుధవారం నాడు
రేబాల పంచాయితీ అమ్మవారితోపులోని
మా స్వగృహమునందు జరుగును.
కావున తెలియజేయడమైనది.

భార్య : సిద్దారెడ్డి ఇంద్రావతమ్మ
మరియు
కుటుంబ సభ్యులు

స్వర్గీయ సిద్దారెడ్డి వెంకటసుబ్బారెడ్డి గారు అవ్వకేట్
మరణం : 08-02-2009

ప్రథమ వర్ధంతి



మంచికి మారుపేరుగా నిలచి
అందరికీ ఆప్యాయతానురాగాలు
పంచి పెట్టిన మా ఇంటి దైవం
శ్రీ అన్నంరెడ్డి కిషోర్‌కుమార్‌రెడ్డి గారి
ప్రథమ వర్ధంతి (13/2/09)
సందర్భంగా వారిని స్మరించుకుంటూ...

అశ్రునయనాలతో

తల్లి - సువర్ణమ్మ భార్య - యూధిక
కుమార్తె - అల్లుడు
శ్వేత - కలవకూరు రాజశేఖర్‌రెడ్డి (KVR)
మనుమడు : ప్రేమ్‌సాయిరెడ్డి మనుమరాలు : హితైషి

స్వర్గీయ అన్నంరెడ్డి కిషోర్‌కుమార్ రెడ్డి (కె.కె.రెడ్డి)
మద్దూరుపాడు, కావలి.
జనవం 08-09-1958
మరణం 13-02-2008

Edited, Printed and Published by N. Dolendra Prasad. Ph: 091-861-2327354, Offset Printing at Zaminryot Press, Nellore.